నమస్తే తెలంగాణ

నల్లగొండ

వాతావరణం
గరిష్ఠం 29.8°
కనిష్ఠం 17.0°

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com | ntnalgonda.com | పేజీలు : 16

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా

బోయిళ్ల విద్యాసాగర్



- సొంతూరు నూతనకల్ మండలం ఎడవెల్లి
- తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పోరాటం
- గుర్తించి పదవి కట్టబెట్టిన సీఎం కేసీఆర్
- నియామకంపై స్థానిక టీఆర్ఎస్ నాయకుల హర్షం

వివరాలు 15లో...

గొర్రెల పంపిణీలో

జిల్లాకు ప్రథమ స్థానం

- ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు ఇతర ప్రాంతాలకు తరలకుండా చర్యలు
- జిల్లా సరిహద్దుల్లో నిఘా పటిష్టం
- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

7లో...



శుభాభినందనలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా టీఆర్ఎస్ నేతలు మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, విప్ సునీతా మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పూల రవీందర్, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, వేముల వీరేశం, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమా భరత్ కుమార్, కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, నంద్యాల దయాకర్, నియోజక వర్గ ఇన్‌చార్జులు నోముల నర్సింహయ్య, కాసోజు శంకరమ్మ, కంచర్ల భూపాల్‌రెడ్డి, కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, నాయకులు ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి తదితరులు సీఎంను కలిశారు.

పక్కాగా..

ప్రక్షాళనే..

- 563 రెవెన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి
- 70బృందాలు.. 100రోజులు.. ప్రతిష్టాత్మకంగా నిర్వహణ
- ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక పంపించిన జిల్లా యంత్రాంగం
- రేపటి నుంచి ఈనెల 20వరకు అన్ని రికార్డులూ పునఃపరిశీలన
- జేసీ, డీఆర్ఓ, ఆర్డీఓ నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు
- ఆన్‌లైన్‌లో ప్రక్షాళన, ఆ తర్వాత మ్యాన్యువల్ పహాణీల పనులు



తిప్పర్తిలో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జేసీ నారాయణరెడ్డి(ఫైల్)

భూ రికార్డుల ప్రక్షాళన ఇలా..

మండలాలు	31
మొత్తం రెవెన్యూ గ్రామాలు	563
రికార్డుల ప్రక్షాళన పూర్తయినవి	563
జిల్లాలో భూ విస్తీర్ణం	17,07,111.36 ఎకరాలు
పరిశీలించిన భూమి	16,56,586.20 ఎకరాలు
పరిశీలించిన సర్వే నంబర్లు	1,44,0726

14లో..

100రోజులు.. 70రెవెన్యూ బృందాలు.. నిర్విరామంగా చేసిన కృషితో ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం భూ రికార్డుల ప్రక్షాళన పక్కాగా పూర్తయింది. వీఆర్‌ఏ, వీఆర్‌ఓలు మొదలు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా.. రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ వంతుగా అందించిన సహకారంతో రికార్డుల ప్రక్షాళన సెప్టెంబర్ 15న మొదలై డిసెంబర్ 25తో ముగిసింది. ఇక రేపటి నుంచి ఈ నెల వరకు మరో దఫా సరి చేసిన రికార్డుల ప్రక్షాళనకు ఉన్నతాధికారుల బృందాలు అన్ని మండలాల్లో పర్యటించనున్నాయి. ఇందుకోసం జేసీ, డీఆర్‌ఓతోపాటు ముగ్గురు ఆర్డీఓల నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. ఇప్పటికే 563రెవెన్యూ గ్రామాల్లో పూర్తి చేసిన రికార్డుల ప్రక్షాళన లెక్కలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన జిల్లా యంత్రాంగం.. సరి చేసిన ప్రతి రికార్డును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడంతోపాటు మ్యాన్యువల్ పహాణీలు సైతం సిద్ధం చేయనుంది.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ

జల్సా...

వివరాలు 7లో..

- డిసెంబర్ 31న మద్యం ఖర్చు రూ.3.7కోట్లు
- ఈ ఏడాది ఎక్సైజ్ శాఖకు రూ.829.75కోట్ల ఆదాయం
- డిసెంబర్‌లో రూ.81.88 కోట్లు
- గతేడాదికంటే 24శాతం అధికం



రూ.3.74కోట్లు.. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా విక్రయించిన మద్యం సరుకు విలువ ఇది. కేవలం డిసెంబర్‌లో 81.88కోట్లు ఎక్సైజ్‌శాఖ ఆర్జించగా.. ఏడాది మొత్తం రూ.829కోట్ల ఆదాయం లభించింది. గతేడాదితో పోలిస్తే 24శాతం అదనం.

– నల్లగొండక్రైం

క్రైం ఖబర్

పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు



ఎస్పీ	శ్రీనివాసరావు	9440795600
ఏఎస్పీ	పద్మనాభరెడ్డి	9440795601
శంకరయ్య(నల్లగొండ)	ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902629
శ్రీనివాసరావు	ఏఆర్ డీఎస్పీ	9440795609
మనోహర్	ఇంటెలిజెన్స్ డీఎస్పీ	9440700191
ప్రభాకర్	ఏసీబీడీఎస్పీ(నల్లగొండ)	7382625525
అనురాధ	సీఐ మహిళా పోలీస్‌స్టేషన్	9440795651
సుధాకర్	నల్లగొండ డీఎస్పీ	9440795655
శ్రీనివాస్	మిర్యాలగూడ డీఎస్పీ	9440795636
రవికుమార్	దేవరకొండ డీఎస్పీ	9440795638
ఆదిరెడ్డి	ట్రాఫిక్‌సీఐ(నల్లగొండ)	9440795624
శ్రీనివాస్	వన్‌టౌన్ సీఐ(నల్లగొండ)	9440795631

whats app no. 9100941400 Nalgonda District Police

తక్షణ పోలీస్ సాయానికి 100కు డయల్ చేయండి

కిరాతకం

- కూతురుకు విషమిచ్చి తానూ తాగిన తండ్రి
- గొడవపడిన అత్తపై బ్లేడుతో దాడి
- చింతలపాలెం మండలం తమ్మారంలో ఘటన



చికిత్స పొందుతున్న పాప నవ్యశ్రీ, తండ్రి నర్సింహారావు

చింతలపాలెం : కుటుంబ కలహాలతో విచక్షణ జ్ఞానం మరిచి కూతురికి ఎలుకల మందు తాపించి.. అప్పై తానూ తాగాడు.. అప్పై గొడవపడిన అత్తపై మృగంలా దాడి చేసి గొంతు కోశాడు ఓ అల్లుడు.. ఈ ఘటన చింతలపాలెం మండలం తమ్మారంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ్మారం గ్రామానికి చెందిన చిల్లా నర్సింహారావుకు భార్య లావణ్య, కూతురు నవ్యశ్రీ(13నెలలు) ఉంది. వీరికి ఐదేళ్ల క్రితం వివాహమైంది. నర్సింహారావు మేళ్లచెర్వు సువర్ణ సిమెంట్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు అక్కడే ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నాడు. రెండు రోజుల సెలవులు రావడంతో సొంతూరు వచ్చి అదే గ్రామంలోని అత్తగారింటికి కుటుంబసభ్యులతో వెళ్లాడు. ఈ క్రమంలో భార్య, భర్తల మధ్య గొడవలు రావడంతో మంగళవారం ఉదయం పాలల్లో ఎలుకల మందు కలిపి తన కూతురికి తాపించి.. తానూ తాగాడు.. గమనించి భార్య లావణ్య కూతురిని స్థానిక దవాఖానకు తీసుకెళ్లింది. అంతలోనే అత్త లక్ష్మి, అల్లుడి మధ్య తగాదా మొదలైంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఆమెపై దాడి చేసి బ్లేడుతో గొంతు కోశాడు. రక్తపు మడుగులో ఉన్న అత్త లక్ష్మిని స్థానికులు గమనించి హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. కుమార్తె నవ్యశ్రీకి మేళ్లచెర్వు ప్రైవేటు దవాఖానలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో కోదాడలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. నర్సింహారావును హుజూర్‌నగర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నర్సింహారావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ పరమేష్ తెలిపారు.

సాగర్ ఎడమకాల్వలో విద్యార్థి గల్లంతు



అనాస్(ఫైల్)

వేములపల్లి : నాగార్జునసాగర్ ఎడమకాల్వలో పడి ఓ విద్యార్థి గల్లంతైన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడలోని ఇస్లాంపురానికి చెందిన ఎస్‌కే.అనాస్ స్థానిక అరవింద జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జనవరి 1న సెలవురోజు కావడంతో అదే కళాశాలకు చెందిన మరికొంతమంది స్నేహితులతో కలిసి వేములపల్లిలోని సాగర్ ఎడమకాల్వ వద్దకు వెళ్లాడు. అయితే కాలువ మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అనాస్ కాల్వలోకి పడిపోయాడు. పడిపోయిన స్నేహితుడిని చూసి భయంతో తోటి మిత్రులు పారిపోయారు. మంగళవారం ఉదయం పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కాల్వకట్టపై ఉన్న బండి, చెప్పులు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు విద్యార్థికి సంబంధించిన ద్విచక్ర వాహనం ద్వారా ఆచూకీ తెలుసుకుని తల్లిదండ్రులకు తెలియజేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం విద్యార్థి తండ్రి అన్వర్‌పాషా తన కొడుకు కన్పించడం లేదని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని గల్లంతైన విద్యార్థి కోసం కాల్వలో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్‌ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

ప్రేమ విఫలమైందని రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య

నల్లగొండక్రైం : ప్రేమ విఫలమైందని రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ పట్టణంలోని హనుమాన్‌నగర్ సమీపంలో రైలు పట్టాలపై మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి యాదాద్రి జిల్లాలోని బండసోమారం గ్రామానికి చెందిన కె.మహేష్(25) భువనగిరిలో మూడు సంవత్సరాల క్రితం ఐటీఐ పూర్తి చేశాడు. ఆ సమయంలో ఒక అమ్మాయిని ప్రేమించగా ఆమె అంగీకరించలేదు. అప్పటి నుంచి మహేష్ మనస్తాపంతో బాధపడుతూ నెల రోజుల క్రితం ఆత్మహత్య చేసుకునేందుకు నల్లగొండ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. గమనించిన రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. తిరిగి మంగళవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి శివరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకి తరలించినట్లు రైల్వే ఎస్‌ఐ అచ్యుతమ్ తెలిపారు.

వేధింపులు తాళలేక వివాహిత..

నార్కట్‌పల్లి : వేధింపులు తాళలేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంలలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణ వెల్లెంలకు చెందిన దామెర వెంకన్న, లక్ష్మి(30)కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మద్యానికి బానిసైన భర్త వెంకన్న ఏ పనులు చేయక లక్ష్మిని వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో వేధింపులు తాళలేక లక్ష్మి సోమవారం రాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. చుట్టుపక్కలవారు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి సోదరుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

శిశుగృహకు ఆడశిశువు అప్పగింత



చిన్నారిని శిశుగృహకు తరలిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, ఆడశిశువు

హాలియా, నమస్తే తెలంగాణ : రెండవ సంతానంలో పుట్టిన ఆడశిశువును సాకే ఆర్థిక స్థోమత లేక 19 రోజుల అనంతరం నల్లగొండ శిశుగృహకు అప్పగించిన సంఘటన హాలియాలో మంగళవారం చోటు చేసుకుంది. అనుముల ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం జయరాంతండాకు చెందిన రమావత్ భీమా, నాగమణి దంపతులకు మొదటి ఆడపిల్ల పుట్టింది. తిరిగి గత నెల 13న రెండవ సంతానంలో కూడా ఆడశిశువే జన్మించింది. ఆడపిల్లను సాకే ఆర్థిక స్తోమత లేకపోవడంతో తమ రెండవసంతానంగా పుట్టిన పాపను అంగన్‌వాడీ అధికారులకు అప్పగించడానికి వచ్చారు. దీంతో గత నెల 16న ఐసీడీఎస్ అధికారులు ఆడపిల్లల రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో తో గిరిజనదంపతులు తమ బిడ్డను తామేసాదుకుంటామని మనస్సు మార్చుకుని తిరిగి తమ ఇంటికి తీసుకు వెళ్లారు. తిరిగి మంగళవారం దంపతులు ద్వరా శిశువును అప్పగించడానికి రావడంతో దంపతులకు ఐసీడీఎస్ అనుముల సీడీపీఓ గంధం పద్మావతి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఐనప్పటికీ తల్లిదండ్రులు వారి మాటను వినకపోవడంతో ఆడశిశువును నల్లగొండ శిశుగృహకు అప్పగించారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు

నిడమనూరు : మద్యం సేవించి వాహనం నడిపిన నేరానికి గాను వ్యక్తికి జైలు శిక్షను విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. కోర్టు నాజర్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 13న త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన మహ్మద్ హుస్సేన్ మద్యం సేవించి పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్‌ఐ ఆరిఫ్ మంగళవారం నిందితుడు హుస్సేన్‌ను కోర్టులో హాజరుపర్చారు. కేసును విచారించిన జడ్జి నిందితుడికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షను ఖరారు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శ్రీకాంత్ మృతదేహం

చిట్యాల : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 31న హైదరాబాద్‌లోని అంబర్‌పేటకు చెందిన దేవరప్పల శ్రీకాంత్(22) తన మిత్రుడితో కలిసి గుంటూరు నుంచి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మండలంలోని వెల్మినేడు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గరకు రాగానే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయపడిన శ్రీకాంత్‌ను హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.



భిక్షం మృతదేహం

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడు మృతి

చిట్యాల : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దకాపర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డెగాని భిక్షం(54) సోమవారం సాయంత్రం కల్లు గీయడానికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు వ్యవసాయబావుల వద్ద వెతుకినా ఆచూకీ లభించ లేదు. అర్ధరాత్రి సమయంలో గ్రామ శివారులో తాటిచెట్టు వద్ద భిక్షం మృతదేహాన్ని గుర్తించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బాలాగోపాల్ తెలిపారు.

బైకును ఢీకొన్న లారీ

- త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

కొండమల్లేపల్లి : బైకును లారీ ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలు కోసం బంక్‌లోకి వస్తున్న పల్సర్ బైక్ పైకి టిప్పర్ దూసుకెళ్లడంతో బైక్ లారీ కిందపడి నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది.



లారీ కింద ఇరుక్కుపోయిన బైకు

ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగు పరిచేందుకే

ఈ పాస్ యంత్రాలు : కలెక్టర్

నీలగిరి : రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ నిర్వహిస్తున్న చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు డీలర్లందరికి ఈ పాస్ యంత్రాలు అందజేస్తున్నట్లు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రేషన్ డీలర్లకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిత్యావసరాల పంపిణీ పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క డీలర్‌కు ఈ పాస్ యంత్రం మంజూరు చేసి, వాటిని వినియోగించుకునేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఖచ్చితంగా లబ్ధిదారుడికి నిత్యావసరాలు అందుతాయన్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని వాటిని నివారించేందుకు ఈ యంత్రాలను వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. జేసీ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రేషన్ డీలర్‌కు ఈపాస్ యంత్రాలు అందజేస్తున్నామన్నారు. దీని ద్వారా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం ఉండదన్నారు. యంత్రాల వినియోగాన్ని డీలర్లు శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. అంతకు ముందు ఈ పాస్ వినియోగంపై హైదరాబాద్ నుంచి వచ్చిన బృందం సభ్యులు డెమో ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్ఓ ఉదయ్‌కుమార్, డీఎం భాస్కర్, డీలర్ల సంఘం నాయకులు, సివిల్ సప్లయి అధికారులు సత్యనారాయణ, ప్రభుదాస్, అజిజ్, సయ్యద్, సంఘమిత్ర పి. నాగరాజు పాల్గొన్నారు.



ఈపాస్ యంత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, జేసీ నారాయణరెడ్డి

గౌడ సంఘం మండల కమిటీ



నర్సింహాగౌడ్

నాంపల్లి : గౌడ సంఘం మండల కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాకునూరి నారాయణగౌడ్, నాయకుడు ఎస్. మారయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నల్లగొండలో జరిగిన గౌడ సంఘం సమావేశంలో మండలాధ్యక్షుడిగా గానుగువెల్లికి గ్రామానికి చెందిన కారింగు నర్సింహాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పానగంటి వెంకటయ్య, కోశాధికారిగా వీరమల్ల ఇద్దయ్య, సభ్యులుగా మారెపాక యాదయ్య, కాటం లక్ష్మయ్య, పల్స సైదులు, చింతపల్లి వెంకటయ్య ఎన్నికయ్యారు.

కిష్టాపురం 'ఎంపీటీసీ'కి టీడీపీ నామినేషన్

మునుగోడు : మండలంలోని కిష్టాపురం ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థి పులకరం భిక్షం ఆ పార్టీ కార్యకార్యనిర్వహణ కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ తో కలిసి మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి విద్యాసాగర్, టీడీపీ మండలాధ్యక్షుడు జిట్టగోని యాదగిరి, మక్కెన అప్పారావు, కర్నాటి లింగయ్య, సింగం గిరి, జాల ఊశయ్య, విశ్వనాథం ఉన్నారు.

యల్లయ్య మృతి దురదృష్టకరం

మునుగోడు : మండల పరిధిలోని మధనాపురం గ్రామానికి చెందిన గజ్జెల యల్లయ్య అకాల మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం మధనాపురంలో యల్లయ్య భౌతిక కాయానికి కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్యయాదవ్, ఎంపీటీసీ పందుల భాస్కర్, వివిధ పార్టీల నాయకులు పందుల మల్లేష్, సుర్గి చలపతి, యడవెల్లి సురేష్, పందుల పాండు, దుబ్బ రాజశేఖర్, తిరుపారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

శాలిగౌరారం : మండల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ 2018 క్యాలెండర్, డైరీని ఎంపీపీ లోకసాని లావణ్య, జడ్పీటీసీ ఐతగోని సునిత ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంజి హరీష్‌కుమార్, ఎంఈఓ నాగయ్య, టీఆర్ఎస్ నాయకుడు ఐతగోని వెంకన్నగౌడ్, పీఆర్టీయూ రాష్ట్ర బాధ్యుడు అంజయ్యగౌడ్, మండలాధ్యక్షుడు పున్న శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రమాకాంత్‌రెడ్డి, నర్సింహాచారి, సారంగ నాగయ్య, రాజారత్నం, ప్రభాకర్, రమణారావు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

మునుగోడు : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌ను మండల పరిధిలోని పలివెల జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈఓ కూకుట్ల నర్సింహ, ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి పెంటయ్య మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సతీష్, శ్రీనివాసాచారి, జానకిరాణి, రాంభూపాల్, శోభారాణి, కవిత పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సుధాకర్ యాదయ్య, పుల్లయ్య, భిక్షమయ్య, భీష్మాచారి, భిక్షం, బ్రహ్మచారి పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

శాలిగౌరారం : ఈనెల 4న మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన టీమాస్ ఫోరం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి గద్దపాటి అరవింద్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో టీమాస్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బట్ట రామచంద్రు, మక్క బుచ్చిరాములు, విద్యావతి,గుండ్ల నర్సింహ, ఖాజామియా, చిల్లంశెట్టి కృష్ణమూర్తి, యాదలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్

- టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం



మాట్లాడుతున్న టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి సత్యం

మునుగోడు : సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుందని టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ దేవుడు కేసీఆర్ అని అన్నారు. నేడు అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. గత పాలకులు దివ్యాంగులకు రూ.500 పింఛన్ మాత్రమే ఇచ్చేవారని, కానీ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 1500 పింఛన్ అందజేస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడారన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు పూల వెంకటేష్, గంగుల రాములు, దాసరి లింగస్వామి, నాతి శేఖర్, గంగుల వెంకన్న, రేవెల్లి సైదులు, వట్టికోటి శివ, ముప్ప వెంకట్‌రెడ్డి, దాసరి రవి, తీగల నర్సింహ, చీమల రాజు, గుర్రం లక్ష్మయ్య, బొజ్జ శ్రీను, లెంకల శ్రీనివాస్‌రెడ్డి, పంతంగి నర్సింహ, కొండూరు శ్రీకాంత్, కిరణ్‌రెడ్డి, పంతంగి సందీప్, పవన్ ఉన్నారు.

నిరంతర విద్యుత్ టీఆర్ఎస్ ప్రభుత్వ ఘనతే..: జగదీశ్వర్



మాట్లాడుతున్న టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జగదీశ్వర్

మర్రిగూడ : వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్ అందజేస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దంటు జగదీశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సమైక్య పాలనలో తీవ్రమైన విద్యుత్ కొరతతో గంటల కొద్ది రైతులు, ప్రజలు అవస్థలు పడ్డారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ సమస్యలు దూరమయ్యాయని పేర్కొన్నారు. సేద్యానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లు తొలగించి సహకరించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అనంతరం పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలోఎంపీటీసీలు మారగోని వెంకటయ్య, అందుగుల మంజుల,సర్పంచ్ మునగాల అంతిరెడ్డి, ఊడుగు అంజనమ్మ, ఎడ్ల శ్రీరాములు, జిల్లా టెలికం అడ్వయిజరీ కమిటీ మెంబర్ లపంగి నర్సింహ, టీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి సిలివేరు విష్ణు, నాయకులు చాపల మల్లయ్య, ఊడుగు శ్రీను, అంజయ్య, ఏనుగు సత్తిరెడ్డి, సదన్‌లాల్, గోపినాయక్, దామెర సత్తయ్య ఉన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎంఈఓ



విద్యార్థి బన్నిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చండూర్ : క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఎంఈఓ ఎర్రగిన్నెల రవీందర్ అన్నారు. డిసెంబర్ 23 నుంచి 25 వరకు మహరాష్ట్రలోని ఔరంగాబాద్‌లోని ఛత్రపతి శివాజీ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి టాగ్‌ఆఫ్‌వార్ పోటీల్లో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం చెందిన కొల బన్ని(6వ తరగతి) రాష్ట్రం తరుపున అండర్-13జట్టులో పాల్గొని ద్వితీయ స్థానం(సిల్వర్ మోడల్) సాధించాడు. దీంతో పాఠశాలలో బన్నికి మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టస్మా జిల్లా ప్రధానకార్యదర్శి కోడి శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ వెంకట్రావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కమ్మగూడెం చర్చి ఉత్సవాలు



రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ఫాదర్ తానయ్య తదితరులు

మునుగోడు : మండలంలోని కమ్మగూడెంలోని యేసు నామకరణ ఆలయం (చర్చి) ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం దివ్యపూజ బలి సమర్పణ సమష్టిగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ చింతపల్లి రాజశేఖర్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు కట్టుబాటు విధానాలతో దైవచింతన పొందితే ముక్తిమార్గముంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎ.రాములు, చర్చి గురువు ఫాదర్ తానయ్య, ఫాదర్లు, మత కన్యలు, క్రైస్తవులుపాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి : వరలక్ష్మి



మాట్లాడుతున్న సర్పంచ్ వరలక్ష్మి

శాలిగౌరారం : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ సకినాల వరలక్ష్మీనర్సయ్య అన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు ఇచ్చేశిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వంగమర్తిలో పక్షనల్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పారిశుధ్యం మెరుగు పర్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, శిక్షకులు బుడిగె శ్రీనివాస్, శీలం వెంకన్న పాల్గొన్నారు.



ఎంపీ నర్సయ్యగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఎంపీ నర్సయ్యగౌడ్‌కు శుభాకాంక్షలు

మర్రిగూడ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మర్రిగూడ మండల నాయకులు మంగళవారం భువనగిరిలోని ఎంపీ నివాసంలో ఎంపీ బూరనర్సయ్యగౌడ్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వయిజరీ కమిటీ మెంబర్ పందుల రాములుగౌడ్, ఇందుర్తి మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, ఐతగోని యాదగిరిగౌడ్ ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న సర్పంచ్ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ : సీఎం సహాయనిధి పేదలకు వరమని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, సర్పంచ్ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఖుదాభక్షిపల్లి గ్రామానికి చెందిన పందుల వెంకటయ్యకు రూ.12వేలు, ఏర్పుల లక్ష్మమ్మకు రూ.5వేలు సహాయనిధి చెక్కులు మంజూరు కాగా, ఆ చెక్కులను అందజేసి మాట్లాడారు. సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందజేసి ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మైలారపు గిరీష్, కారింగు నర్సింహ, మాతంగి నవీన్, సైదులు పాల్గొన్నారు.

ముదిరాజ్ గ్రామ కమిటీల ఎన్నిక

మునుగోడు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముదిరాజ్ నూతన కమిటీలను మంగళవారం ఆ సంఘం మండలాధ్యక్షుడు కాయితం వెంకన్నముదిరాజ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. కిష్టాపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా సింగినేని గోపాల్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా కన్నయ్య, కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారిగా అంజయ్య, సహాయ కార్యదర్శులుగా బుచ్చయ్య, సత్తయ్య ఎన్నికయ్యారు. గూడెపూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా విష్ణుముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా కొంగల వెంకన్న, కార్యదర్శిగా జిట్టగోని వెంకటేశం, కోశాధికారిగా పెద్దిరాములు, డైరెక్టర్లుగా రామచంద్రంతో పాటు పలువుర్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ముదిరాజ్ నాయకులు కాయితం రామలింగం, మండల ఇన్‌చార్జి గడ్డం రఘుపతి, జిల్లా అధ్యక్షుడు నక్క రాంబనేష్ పాల్గొన్నారు.

పెర్కకొండారం కాంగ్రెస్ గ్రామ కమిటీ

శాలిగౌరారం : మండల పరిధిలోని పెర్కకొండారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూక సత్తయ్యయాదవ్ మంగళవారం తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవరకొండ వెంకన్న, వర్కింగ్ అధ్యక్షుడిగా యామగాని వెంకన్న, ఉపాధ్యక్షులుగా గుండెబోయిన రాజు, జక్కుల సైదులు, ప్రధాన కార్యదర్శి నంద్యాల మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి బత్తుల లింగయ్య ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా పల్స సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బత్తుల జలేందర్, ఉపాధ్యక్షులుగా దేవరకొండ నాగరాజు, పగిడిమర్రి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా రెడిమళ్ల బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా నారగోని శంకర్ ఎన్నికయ్యారు.

నేటి నుంచి సావిత్రీబాయి పూలే జయంత్యుత్సవాలు

నాంపల్లి : చదువుల తల్లి, విద్యావేత్త సావిత్రీబాయి పూలే జయంత్యుత్సవాలను నేటి నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు స్వైరోస్ జిల్లా అధ్యక్షుడు పూదరి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు విద్యనందించి వెలుగులు నింపిన జ్యోతిరావుపూలే, సావిత్రీబాయి పూలేలు నేటి యువతకు ఆదర్శమన్నారు.

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ చరిత్రాత్మకం

• జడ్పీచైర్మన్ బాలూనాయక్

డిండి : వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చరిత్రాత్మకమని అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభు త్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నదని జడ్పీచైర్మన్ నేనావత్ బాలూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వా మి ఆలయంలో రూ.5లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. అ నంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అనంతరం అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్‌రావు, కుర్మారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కాశన్న, పాపానాయక్, శశిధర్ రెడ్డి, శ్రీనివాసరావు, రవి, కలీం, గోవర్ధన్‌రావు, శ్రీనివాసులు, లక్ష్మణ్, సాయి, భిక్షపతి, బద్యానాయక్ పాల్గొన్నారు.


కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్మన్ బాలూనాయక్


అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న బాలూనాయక్


పండ్లు పంపిణీ చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకుడు రాంబాబునాయక్

బధిరులకు పండ్లు పంపిణీ

కొండమల్లేపల్లి : కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ జోగ్యా తండా సమీపంలోని సోలీడార్ తెలంగాణ బధిరుల పాఠశాలలో సంజీవని ఐటీసీ కళాశాలకు చెందిన విద్యార్థి వాంకుడావత్ రాజశేఖర్‌నాయక్ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. కేక్‌కట్ చేసి, పండ్లు, స్వీట్లు, కాస్మోటీస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ రాంబాబునాయక్ మాట్లాడుతూ బధిరులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామావత్ లక్ష్మణ్‌నాయక్, సంజీవని ట్రస్ట్ నిర్వహకుడు జోసెఫ్‌తంబి, ఐటీసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనునాయక్, సోలీడారాంధ్ర ట్రస్ట్ నిర్వహకులు దార్ల భాస్కర్, రాము, రవి, కృష్ణ, బధిరుల పాఠశాల నిర్వహకులు సురేష్‌కుమార్, చంద్రయ్య, అంజిరెడ్డి, సైదానాయక్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి: ఎంఈఓ


ఆర్థికసాయం అందజేస్తున్న ఎంఈఓ వేమారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు ముందుకురావాలని ఎంఈఓ వేమారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు ప్లాన్ ఇండియా సహకారంతో మహిత సంస్థ ఆధ్వర్యంలోవిద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు రూ.6వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో మహిత సంస్థ కోఆర్డినేటర్ నేనావత్ హరిలాల్, ఎంపీటీసీ సంగునాయక్, పాఠశాల హెచ్‌ఎం కె.మూనా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధ, టీచర్ సరిత పాల్గొన్నారు.

నేడు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ బుధవారం ప్రారంభించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి వేముల రాజేందర్, హాకా ఇన్‌చార్జి సురేందర్‌నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులంతా కందులను మార్కెట్‌కు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.

చందంపేట ఇన్‌చార్జి తహసీల్దార్‌గా రవిశంకర్

చందంపేట : మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా రవిశంకర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో చందంపేట తహసీల్దార్‌గా పని చేసిన యాకుబ్ ఉద్యోగ విరమణ చేయడంతో నేరెడుగొమ్ము మండల తహసీల్దార్‌గా పని చేస్తున్న రవిశంకర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

మేరు సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనయ్య



కొండమల్లేపల్లి : మేరు సంఘం మండల కమిటీని మంగళవారం ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి నరేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన రాపర్తి శ్రీనయ్య, ఉపాధ్యక్షులుగా వెన్న సత్యనారాయణ, చిలువేరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా దీకొండ మోహన్‌రావు, కార్యదర్శులుగా వెన్న లక్ష్మయ్య, వెన్న మధుసూదన్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాపర్తి శ్రీనయ్య మాట్లాడుతు ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంతోషి మాత ఆలయంలో కుంకుమార్చన


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

మాల్ : మాల్‌లోని శ్రీ భవానీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో గల శ్రీ సంతోషి మాత పంచమ వార్షికోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. 201మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన, 51లీటర్ల ఆవుపాలతో అభిషేకం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వూరె లక్ష్మణ్, నిర్వహకులు బ్రహ్మ శ్రీ క్రొవ్విడి సాయికిశోర శాస్త్రి, బ్రహ్మ శ్రీ దేశ్‌పాండేలచే అమ్మవారికి అష్టకల శసహిత విశేష సుంధద్రవపూరిత చందనాభిషేకం, పుష్పాలంకరణ దర్శణం, సహస్ర పుష్పార్చన, అమ్మవారి మూల యంత్ర , 108కలువపూలతో హోమం, అమ్మవారికి సహస్ర గాజుల ఆర్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

'ఆయుత ధర్మదీక్ష' పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షలో పాల్గొనాలని సీపీఎస్ మండలాధ్యక్షుడు కొండ్రుపల్లి మోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎస్ మండల కార్యదర్శి సంతోష్, హెచ్‌ఎం చీన్యా, పీఆర్టీయూ, యూటీఎఫ్ మండల కార్యదర్శులు లోక్యానాయక్, శ్రీరాములు, రవికుమార్, దామోదర్, చంద్రశేఖర్, శోభరాణి, లక్ష్మి, మురళి, ఇందిర, ఉదయ, బాలకిష్టారెడ్డి ఉన్నారు.


గీతిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ బాలూనాయక్

చిన్నారికి జడ్పీచైర్మన్ ఆశీర్వాదం

దేవరకొండ పట్టణంలో టీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొర్ర రాంసింగ్ నాయక్ కుమార్తె గీతిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో జడ్పీచైర్మన్ నేనావత్ బాలూనాయక్ పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి చిన్నారి గీతికను ఆశీర్వదించారు.

గొర్రెలకు మందుల పంపిణీ


గొర్రెలకు మందు వేస్తున్న పశువైద్యాధికారి జీజేపాల్

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు 90శాతం సబ్సిడీతో పంపిణీ చేసిన గొర్రెలకు మందులను కిట్టు రూపంలో ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందజేస్తుంది. అందులో భాగంగా మంగళవారం చింతపల్లి మండలం తీదేడులో 29 యూనిట్లకు, చింతపల్లిలో 20 యూనిట్లకు మందుల కిట్లను పశు వైద్యాధికారి జీజేపాల్ అందజేశారు. ఆయన వెంట ఎస్‌కే మధార్, నాగమణి, రజియా, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బిల్యానాయక్

చింతపల్లి : కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని ఆపార్టీ నాయకుడు బీల్యానాయక్ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డ పురుషోత్తం రెడ్డి, మండలాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్‌యాదవ్, ఎండీ అజహర్, నాయకులు పాల్గొన్నారు.

జానపద కళాకారులను అదుకోవడంపై హర్షం

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ ప్రభుత్వం జానపద కళారుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వట్టెపు యాదగిరి, జానపద కళాకారుల మండలాధ్యక్షుడు భూతం సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, మరియు ప్రభుత్వ సలహాదారు రమణాచారి చేతుల మీదుగా ఆరోగ్య భీమా కార్డు అందుకున్నట్లు యాదగిరి తెలిపారు. రాష్ట్రంలో ఒకే సారి 5500 మంది కళాకారుల ఆరోగ్యబీమా అందించడంతో పాటు మరో 20వేల మంది కళాకారులకు ప్రమాద బీమాను తెలంగాణ ప్రభుత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు.

'దళితులపై దాడి అమానుషం'

దేవరకొండ, నమస్తేతెలంగాణ: మహారాష్ట్రలోని భీమాకోరేగావ్‌లో దళితులపై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, భజరంగ్‌దళ్ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ దళిత యువజన జేఏసీ, టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో దళిత యువజన జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్ర కృష్ణజాంబవ్, టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య, నాయకులు ముదిగొండ సాగర్, ఆరెకంటి ఎసయ్య, పగిడిమర్రి రాములు, చాట్ల ఆంజనేయులు, నామిని ప్రశాంత్, కొర్ర వినోద్, రమేష్, రవి, మల్లేష్, వంగూరి రవి, ఎర్ర నగేష్, వై నరేందర్, శివ, శ్రావణ్, శివ, అన్నెపాక నరేష్ ఉన్నారు.

బర్దన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : కేశవరెడ్డి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి ఏబీ బర్దన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆపార్టీమండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రజాభవన్‌లో బర్దన్ ద్వితీయ వర్ధంతిని నిర్వహించారు. బర్దన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పునూతల వెంకటయ్య, పగిళ్లబుచ్చయ్య, తోటపల్లి నగేష్, నూనె వెంకటేశ్వర్లు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు వలమల్ల ఆంజనేయులు, మల్లయ్య, జాకీర్ ఉన్నారు.

పశు పోషణతో ఆర్థికంగా స్థిరపడాలి : రమేష్

మిర్యాలగూడ రూరల్ : పాడి రైతులు పశు పోషణపై దృష్టి సారించి ఆర్థికంగా స్థిరపడాలని మండల పశువైద్యాధికారి రమేష్ కోరారు. మంగళవారం మండలంలోని రాయినిపాలెంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరు, పశు గ్రాసం కారణంగా జీవాలకు, పశువులకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట వీఎల్ఓ వెంకటేశ్వర్లు, జేవీఓ సైదులు, జానిపాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

24గంటల విద్యుత్ కేసీఆర్‌తోనే సాధ్యం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

- టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : రైతులకు 24గంటల విద్యుత్‌ను అందించడం కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మారం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రైతాంగానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు సీఎం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి డీఈ వెంకటకిష్టయ్యతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఆందోళనలు ఉండవని, అవసరమైనప్పుడు బోర్ల ద్వారా నీటిని వినియోగించుకోవచ్చన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు, సుందరి శ్రీను, నర్సింహారావు, పుల్లయ్య, వాషింగ్టన్, నాగేందర్‌సింగ్, ధర్మ, మురళి, రాము, అశోక్, రతన్ సింగ్, రవి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రాజు

శాస్త్రీయ అవగాహనతో సమాజాభివృద్ధి

- ప్రముఖ సామాజికవేత్త రాజు

మిర్యాలగూడ టౌన్ : సమాజాభివృద్ధికి శాస్త్రీయ అవగాహనే ఏకైక మార్గమని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక హౌసింగ్‌బోర్డులో గల చైతన్య పాఠశాలలో ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో 'నమ్మకాలు-నిజాలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అంశాలపై దృష్టిపెట్టి నూతన ఆవిష్కరణలు కనుగొనాలన్నారు. కార్యక్రమంలో వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ప్రిన్సిపాల్ జయంతి, కొండల్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆరెకటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కరణ్‌లాల్

మిర్యాలగూడ అర్బన్ : ఆరెకటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆరెకటిక ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి సంఘం నాయకులు చిలుకూరి కరణ్‌లాల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానికంగా జరిగిన ఆరెకటిక ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సైదాలాల్, దేవోజి, రఘునాథ్, మోహన్ పాల్గొన్నారు.

పల్లెలను స్వచ్ఛతకు కేరాఫ్‌గా మార్చాలి

- ముల్కలకాల్వ పంచాయతీ కార్యదర్శి భవాని



లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి భవాని

మిర్యాలగూడ రూరల్ : ప్రతి ఒక్కరూ బహిరంగ మల విసర్జనను నిర్మూలించి పల్లెలను స్వచ్ఛతకు కేరాఫ్‌గా మార్చాలని మండలంలోని ముల్కలకాల్వ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్.భవాని కోరారు. స్వచ్ఛ్ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు సకాలంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. గ్రామంలో మొత్తం 65 మరుగుదొడ్ల నిర్మించాల్సి ఉండగా 21 పూర్తి చేయడం జరిగిందన్నారు. 15 మందికి చెక్కులను పంపిణీ చేశామన్నారు. మిగిలిన మరుగుదొడ్లను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు ఉన్నారు.

బీసీలకు ఉద్యోగోన్నతిలో రిజర్వేషన్లు కల్పించాలి : జాజుల



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల లింగయ్యగౌడ్

మిర్యాలగూడ అర్బన్ : బీసీ ఉద్యోగులకు ఉద్యోగోన్నతిలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 37 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తుంటే అందులో సగం ఉండాల్సిన బీసీలు మాత్రం కేవలం 3 లక్షల 70 వేల మంది మాత్రమే ఉన్నారన్నారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, రామకృష్ణగౌడ్, వెంకన్నయాదవ్, శ్రీనివాస్, సతీష్, శ్రవణ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎండిపోయిన వరినారును చూపుతున్న ముల్కలకాల్వ రైతులు

'ముల్కలకాల్వ మేజర్ చివరి భూములకు నీరందించాలి'

మిర్యాలగూడ రూరల్ : ముల్కల కాల్వ మేజర్ పరిధిలో సాగు చేస్తున్న చివరి భూములకు నీళ్లు అందేలా ఎన్ఎస్పీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు రైతులు కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ముల్కలకాల్వ మేజర్ సామర్థ్యం మేరకు నీటి విడుదల చేస్తున్నప్పటికీ కాల్వకు ముందున్న భూముల రైతులు నీటిని వృథా చేయడంతో పాటు అక్రమంగా వినియోగిస్తున్న కారణంగా చివరి భూములకు నీరందడం లేదని వాపోతున్నారు.



దుమ్ముతో ప్రయాణికుల ఇక్కట్లు

- భీమారం-సూర్యాపేట రోడ్డుపై ప్రయాణం నరకపాయం
- నిబంధనలు పట్టని కాంట్రాక్టర్

(వేములపల్లి)

భీమారం-సూర్యాపేట రహదారి పనులు చేపడుతుండడంతో ప్రయాణించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వెళ్లే క్రమంలో తీవ్రమైన దుమ్ము ఎగిసి పడడంతో వెనుక నుంచి వచ్చే వాహనదారులకు రోడ్డుకు కనిపించడం లేదు. రహదారి పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ సరైన నిబంధనలు పాటించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దుమ్ము లేవకుండా ఎప్పటికప్పుడు నీళ్లను చల్లాల్సి ఉన్నప్పటికి అలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



దట్టంగా పేరుకుపోయిన దుమ్ము

సమాచార హక్కు చట్టం సలహా, సహాయ, రక్షణ సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ అర్బన్ : సమాచారహక్కు చట్టం సలహా, సహాయ, రక్షణ సంఘం పట్టణ కమిటీని మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ రుషికేశ్వర్‌రాజు సమక్షంలో ఎన్నుకున్నారు. పట్టణాధ్యక్షుడిగా రాగముల శివశంకర్, ఉపాధ్యక్షుడిగా జాస్తి సుధీర్‌కుమార్‌కు రుషికేశ్వర్‌రాజు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మునీర్, సుంకు శ్రీనివాస్, రెహమాన్, ఉపేందర్, కుతుబుద్దీన్, అంజయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.




నియామకపత్రాలను అందజేస్తున్న రుషికేశ్వర్‌రాజు

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్



శ్రీనివాస్

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ లెక్చరర్ సింగస్ శ్రీనివాస్ ఎంపికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగిన ఎన్నికల్లో శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. శ్రీనివాస్‌ను పట్టణానికి చెందిన పలువురు అధ్యాపకులు అభినందించారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పొగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.



వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.



మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.



సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.



తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.



వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి



ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.



మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

మద్యం ఖర్చు రూ. 3.7కోట్లు

- డిసెంబర్ 31 రాత్రి 3.75కోట్ల మద్యం విక్రయాలు
- ఈ ఏడాది ఎక్సైజ్ శాఖకు రూ.829.75 కోట్ల ఆదాయం
- అంతకు ముందు సంవత్సరం కంటే 24శాతం అధికం
- డిసెంబర్‌లో రూ. 81.88 కోట్ల విక్రయాలు

నల్లగొండక్రైం : మందుబాబులు ఈ సంవత్సరం తెగతాగేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీతో మద్యం అమ్మకాలు ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో సాగాయి. ఎక్సైజ్ శాఖకు రూ.829.75 కోట్ల ఆదాయం రాగా ఇది గతేడాది కంటే 24శాతం అధికం. ఒక్క డిసెంబర్‌లోనే రూ.81.88 కోట్ల మద్యం విక్రయించగా..31న ఒక్క రోజే రూ.3.74 కోట్ల సరుకు అమ్ముడుపోయింది.

ఈ సంవత్సరం జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగి ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయాన్ని తెచ్చి పెట్టింది. ఈ ఏడాది ఎక్సైజ్ శాఖకు రూ. 829 కోట్ల 75 లక్షల ఆదాయం రాగా గత సంవత్సరం కంటే ఇది 24శాతం అధికం. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీతో ఆశాఖకు ఊహించని రీతిలో ఆదాయం వచ్చింది.

రూ. 830 కోట్ల ఆదాయం

జిల్లాలో ఈ ఏడాది ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ. 829 కోట్ల 75 లక్షలకు చేరింది. డిసెంబర్‌లో మద్యం రేట్లు పెంచినప్పటికీ దాని ప్రభావం మందుబాబులపై ఏమాత్రం పడలేదు. జిల్లాలో మొత్తం 136 మద్యం దుకాణాలు, 12 బార్లు ఉన్నాయి. వీటి ద్వారా 2016లో 688 కోట్ల 67 లక్షలు ఆదాయం రాగా ఈ ఏడాది రూ. 141 కోట్ల 8 లక్షలు అదనంగా వచ్చింది.

డిసెంబర్‌లో జోరుగా....

జిల్లాలో ప్రతి ఏడాది డిసెంబర్‌లో మద్యం అమ్మకాలు జోరుగా సాగడం పరిపాటే అయినా ఈ ఏడాది మరీ ఎక్కువగా సాగాయి. 2016లో డిసెంబర్ వరకు రూ. రూ.56 కోట్ల 91 లక్షల విక్రయాలు సాగగా.. 2017 డిసెంబర్‌లో రూ. 81 కోట్ల 88 లక్షల మద్యం అమ్ముడుపోయింది. గతంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 24 కోట్ల 97 లక్షల విక్రయాలు అధికంగా సాగాయి. నూతన సంవత్సర వేడుకల్లో గత నెల 31న రూ. 3 కోట్ల 74 లక్షల మద్యం విక్రయించగా గతేడాది డిసెంబర్ 31న రూ. 4 కోట్ల 42 లక్షలు అమ్ముడుపోయింది. అయితే ఈ సారి మాత్రం డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీ కలిపి సుమారు 8 కోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగినట్లు సమాచారం.

గొర్రెల పంపిణీలో జిల్లాకు ప్రథమ స్థానం : కలెక్టర్

నీలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో జిల్లా మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో పశు సంవర్ధక , రెవిన్యూ, పోలీస్, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్టు, మార్కెటింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను ఎట్టి పరిస్థితులలోను, ఏ మార్గం ద్వారా నైనా ఇతర జిల్లాలకు తరలించడాన్ని సహించేది లేదని, అలా తరలించే వారిపై కేసులు పెట్టడంతో పాటు, గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొందరు మత్స్యకారులు తమ బోట్ల ద్వారా ఇతర జిల్లాలకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని నివారించేందుకు పోలీస్ శాఖ గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, బోట్లను వెంటనే తమ అధీనంలోకి తీసుకోవాలని, గొర్రెలను తరలించే వారిపై కేసులునమోదు చేసి వారికి శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో నల్లగొండ జిల్లా ముందున్నందున ఇక్కడ రీసైక్లింగ్ గాని, రీసేల్‌గాని ఎట్టి పరిస్థితులలో జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అడవిదేవులపల్లి, కంబాలపల్లి, పొగిల్ల సర్కిల్ తండా, చందంపేట బోటింగ్ పాయింట్ల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్వహించబడే సంతలకు ఇతర జిల్లాల నుంచి గొర్రెలకు తీసుకొచ్చి అమ్ముతు వాటి సహకారంతో ప్రభుత్వం అందజేసిన గొర్రెలను తారుమారు చేసే అవకాశం ఉందని, సంతలలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఒక్క గొర్రె కూడా ఉండకుండా సంబంధిత సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండాలన్నారు. గొర్రెల పంపిణీ అమలును తనిఖీచేసేందుకు హైదరాబాద్ ఏడీఏ అశోక్‌కుమార్ వచ్చారన్నారు. వీరితో పాటు గిరిజన సంక్షేమ అధికారి నరోత్తమ్‌రెడ్డి కలిసి జిల్లాలో గొర్రెల యూనిట్లను తనిఖీ చేస్తారన్నారు. వాడపల్లి చెక్‌పోస్టు వద్ద జిల్లా నుంచి గొర్రెలను తరలించే 22 వాహనాలు పట్టుకుని కేసులు బుక్ చేసి సంబంధితులపై చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఖీమ్యానాయక్, పశుసంవర్థక శాఖ ఏడీఎహెచ్ రమేష్, చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్‌శ్రీనివాసరావు, సీఐ ఆదిరెడ్డి, మార్కెటింగ్ ఏడీ కలీం, సంబంధిత పోలీస్, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్టు, మార్కెటింగ్ శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

డ్రమ్‌సీడర్ పాలం సూపర్

- నేరుగా వరి నారు విత్తవచ్చు
- తక్కువ నీరు.. తక్కువ ఖర్చు
- కూలీల కొరత సమస్యకు చెక్
- సరైన పద్ధతులతో అధిక లాభాలు


డ్రమ్‌సీడర్‌తో నేరుగా వరి విత్తే పద్ధతి

డ్రమ్‌సీడర్ సాగుతో అధిక లాభాలు పొందివచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సాగు ద్వారా నీటితో పాటు, కూలీల సమస్యను అధిగమించొచ్చని చెబుతున్నారు. సరైన పద్ధతులు పాటించడంతో అధిక దిగుబడులు పొంది లాభాలు ఆర్జించవచ్చని సూచిస్తున్నారు. డ్రమ్‌సీడర్ ఉపయోగిస్తే సాలుకు సాలుకు నడుమ 20 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 10 సెంటీమీటర్లు, ఎడం ఉండేట్లు విత్తుకోవడానికి వీలవుతుంది. ఇలా చేయడం వల్ల సాళ్ల మధ్య కలుపుతీసే యంత్రాన్ని నడిపి కలుపును భూమిలోకే కలియదున్ని మంచి ఫలితాన్ని పొందవచ్చు.

– మేళ్లచెర్వు/నేరేడుచర్ల

పొలాన్ని 15రోజులు ముందుగానే చదును చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి. విత్తనాలు విత్తడానికి 4రోజులు ముందు మరోసారి పొలాన్ని చదును చేసి ఎగుడు, దిగుడు లేకుండా సమానంగా చేయాలి. పొలంలో నీరు నిల్వ ఉండకుండా కేవలం బురద పదును ఉండే విధంగా చూసుకోవాలి. తదుపరి ఎకరానికి 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ ఎరువును ఆఖరి దశలో కలిపి దున్నాలి. అనంతరం సిఫారసు చేసిన నత్రజనిని 3భాగాలుగా చేసి విత్తిన 15, 35, 60 రోజులకు వేయాలి. విత్తనం విత్తే 24 గంటల ముందు పొలంలో నీటిని తీసేసి నేలను చిక్కటి బురద పొరగా ఉండేలా చేసుకోవాలి. విత్తనం విత్తే ముందు పొలంలో కాగితపు పొర మందం నీరుండేలా చూసుకోవాలి. ఎకరానికి 12 నుంచి 16 కిలోల వరి విత్తనాలను ఒకరోజు నీటిలో నానబెట్టి మండె కట్టాలి. విత్తనాలను 24 గంటల పాటు నీటిలో నానబెట్టి తర్వాత 24 గంటలు మండెకట్టాలి. విత్తనాల ముక్కులు పగిలి తెల్లగా మొలక కనిపించగానే విత్తుకోవాలి. తర్వాత మూడ్రోజులకొకసారి పొలంలో నీరు పెట్టుకుని తీసేయాలి. ఈ పద్ధతిని 15 రోజుల పాటు పాటించాలి. ఆ తర్వాత మొలక ఎత్తను బట్టి నీరు పొలంలో తగిన మోతాదులో నిల్వ ఉంచుకోవాలి. ఈ పద్ధతిలో ఎకరానికి 12 కిలోల విత్తనాలు సరిపోతాయి.

యంత్రం ఉపయోగించే విధానం..

మొలకెత్తిన విత్తనాలను 2/3 వంతు డ్రమ్ములో నింపాలి. డ్రమ్ మూతను మూసి లాక్ చేయాలి. డ్రమ్ సీడర్‌ను సాధారణంగా మనిషి నడిచే వేగంతో పొలంలో ఒక అంచు నుంచి సమానంగా లాగాలి. డ్రమ్‌సీడర్ రెండో గాడిని కొలమానంగా నిర్ణయించుకుని రెండోసారి డ్రమ్‌సీడర్ లాగేటప్పుడు మొదటి చక్రం డ్రమ్‌సీడర్ గాడిలో నడిపించాలి. తద్వారా సాళ్లు తేడా లేకుండా వస్తాయి. ఇలా పోవడం వల్ల సాలుకు సాలుకు మధ్య 20 సెంటీమీర్ల ఎడం ఉంటుంది. డ్రమ్‌సీడర్ రంధ్రాల ద్వారా వచ్చే విత్తనాలు సమానంగా పడుతున్నాయో లేదో అప్పుడప్పుడు పరిశీలించుకోవాలి. డ్రమసీడర్‌లో విత్తన మోతాదు లెవల్ 1/4 వరకు వచ్చినప్పుడు తిరిగి విత్తనాలను నింపాలి.


డ్రమ్ సీడర్‌లో వరి విత్తనాలు పోస్తున్న దృశ్యం

ప్రయోజనాలు..

కూలీల ఖర్చు ఉండదు. విత్తనాలు సమానంగా విత్తితే మొక్కల సాంద్రత సమానంగా ఉంటుంది. విత్తన మోతాదు 50 శాతం తగ్గుతుంది. పంట 10 రోజుల ముందు పక్వతకు వస్తుంది. ఇద్దరు వ్యక్తులు రోజుకు రెండు ఎకరాలలో విత్తుకోవచ్చు. డ్రమ్ సీడర్‌తో ఖర్చు తక్కువ రావడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు.


డ్రమ్ సీడర్ ద్వారా నాటు వేసిన పొలం

డ్రమ్‌సీడర్‌తో లాభాలు అధికం



డ్రమ్‌సీడర్ విధానంలో రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. విత్తనంలో పొదుపు, నారు పెంచడం, నాటడం వంటి ఖర్చులుండవు. ఎకరాకు రూ.2500 నుంచి 3000 వరకు ఆదా అవుతుంది. నీటిని కూడా ఆరుతడుల పద్ధతిలో పెట్టుకోవచ్చు. కోనోవీడర్ ద్వారా కలుపును నివారించవచ్చు. వరి దుబ్బ కూడా అధికంగా పెరుగుతుంది. వరి పంట నాటు పద్ధతి కంటే ముందే కోత దశకు వస్తుంది. కనీసం రెండు నుంచి నాలుగు బస్తాల అధిక దిగుబడి వస్తుంది.

–పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయాధికారి, మేళ్లచెర్వు మండలం, సూర్యాపేట జిల్లా

జై కిసాన్


వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు

- తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి
- పంట మార్పిడి, లాభదాయకం

అతివృష్టి, అనావృష్టి కారణంగా వచ్చే నష్టాలను అధిగమించాలంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు. ప్రతి రైతు వారి ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందులు మోతాదుకు మించి వినియోగించి పెట్టుబడులు పెంచుకుంటున్నారు. పంట మార్పిడి, పెట్టుబడుల విధానాల్లో మార్పు, తగు సూచనలు పాటిస్తే ఏ పంటలోనైనా అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచిస్తున్నారు. వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేసి లాభాలు గడించవచ్చునంటున్నారు.

– కోదాడ టౌన్

ఇటీవల కాలంలో దున్నకుండానే పంటల సాగు (జీరో టిల్లేజి)పద్ధతి రైతుల్లో చాలా ప్రాచుర్యం పొందుతుంది. ఈ పద్ధతిలో వానాకాలం వరి పంట కోసిన తరువాత పొలంలో వరి కొయ్యకాళ్ల పైనే దున్నకుండానే పదును, అదును చూసుకొని మొక్కజొన్న విత్తనాలు నేరుగా విత్తుకోవాలి. ఈవిధానంలో రైతులకు ఎకరాకు రూ.1400 వరకు దున్నకం ఖర్చులు అదా అవడమే కాకుండా నెల రోజుల పంటకాలం కలిసోస్తుంది. దీంతో పాటు నీటిని ఆదా చేయవచ్చు. ఒక ఎకరం వరి పంట పండించే నీటితో రెండున్నర ఎకరాలు మొక్కజొన్న పండించవచ్చు.



మొక్కజొన్న సాగులో పాటించాల్సిన పద్ధతులు..

- మొక్కజొన్నను నవంబర్, డిసెంబర్ నెలల అనంతరం (వరికోతల తర్వాత) విత్తుకోవాలి.
- వరికోసిన తరువాత నేలలో తగినంత తేమ లేకపోతే ఒక తేలిక పాటి తడి ఇచ్చి మొక్కజొన్న విత్తనాలను విత్తుకోవాలి.
- తాడును ఉపమోగించి కానీ లేదా విత్తనం వేసే యంత్రంతో గానీ వరుసకు వరుసకు మధ్య 75 లేదా 60 సెంటీమీటర్లు మొక్కకు మొక్కకు మధ్య 20 లేదా 25 సెం.మీ. ఉండే విధంగా విత్తుకోవాలి.
- వరి మాగాణుల్లో కలుపు ఎక్కువగా వస్తుంది. దీని నివారణకు ఎకరాకు 1.0 కిలోల అట్రజన్ 50 శాతం పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిసేలా పిచికారీ చేయాలి.
- వరి దుబ్బులు చిగురు వేయకుండా పారాక్వాట్ 1.0 లీటరు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తే ముందు లేదా విత్తిన వెంటనే పిచికారీ చేయాలి. సగం మోతాదు అట్రజన్ +సగం మోతాదు పారాక్వాట్ కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- మిగతా యాజమాన్య పద్ధతులు ముఖ్యంగా ఎరువులు, సస్యరక్షణ సాధారణ రబీ మొక్కజొన్న పంటకు ఆచరించినట్లుగానే వరి మాగాణుల్లో సాగు చేసిన మొక్కజొన్నకు వాడాలి.

పంట కోత దశ

పంట కొతకు వచ్చినపుడు కంకులు లేదా బుట్టలపై పొరలు ఎండినట్లు కనిపిస్తాయి. బాగా ఎండిన కండెలు మొక్కలపై కిందికి వేలాడుతూ కనిపిస్తాయి. కండెలలోని గింజలను వేలి గోరుతో నొక్కినపుడు చాలా గట్టిగా ఉండి నొక్కులు ఏర్పడవు. అంతేకాకుండా బుట్టలోని గింజలను తీసి అడుగుబాగం పరీక్షిస్తే (కొన్ని రకాలకు) ఒక నల్లని చార ఉండటం గమనించవచ్చు. ఈ దశలో గింజలో సుమారుగా 25–30 శాతం తేమ ఉంటుంది. కండెలను మొక్కల నుంచి వేరు చేసి గింజలలో తేమ శాతం12–15 వచ్చేవరకు 3–4 రోజులు ఎండలో బాగా ఆరబెట్టాలి.

పేలాల రకం వేసినపుడు గింజలో 30–35శాతం తేమ ఉండినప్పుడే కండెలు కోసి ఎండలో ఆరబెట్టాలి. ఎండలో ఆరబెడితే సరైన పేలాలుగా మారక గింజ పగిలి నాణ్యత తగ్గుతుంది. తీపి రకం వేసినపుడు గింజ పాలుపోసుకునే దశలో కండెలు కోసుకోవాలి. బేబీకార్న్ కొరకు పీచు వచ్చిన 1లేదా 2 రోజుల్లో కోసుకోవాలి. ఆలస్యం చేస్తే బెండులో పీచు శాతం పెరిగి నాన్యత తగ్గుతుంది. మొక్కజొన్న పశువుల మేత కొరకు వేసినప్పుడు 50శాతం పూత దశలో పైరును కొయ్యాలి. ఈ దశలో కంకులను నూర్పిడి చేసేందుకు (గింజలను బుట్ట నుంచి వేరు చేయుట) ట్రాక్టర్‌తో నడిచే నూర్పిడి యంత్రం లేదా కరెంటుతో నడిచే నూర్పిడి యంత్రాలను ఉపమోగించవచ్చు. నూర్పిడి తరువాత 2–3 రోజులు ఎండలో అరబెట్టి, శుద్ధి చేసి గోనె సంచుల్లో గానీ లేదా పాల్తిన్ సంచుల్లో కానీ భద్రపరిచి చల్లని తక్కువ తేమ గల ప్రాంతాల్లో నిల్వ చేయాలి.

నీరు తక్కువుంటే మొక్కజొన్నే మేలు



నీరు తక్కువగా ఉన్న మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేయడం మేలు. ఎకరానికి 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మద్దతు ధర రూ.1425 ఉంది. ప్రభుత్వం మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై అందజేస్తుంది. ప్రైవేటు హైబ్రీడ్ విత్తనాలు వాడుకొని 5 నుంచి 6 తడులు నీటిని అందించగలిగితే ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చు.

– జానీమియా, వ్యవసాయాధికారి. నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా

చైతన్య దివిటీలు

- పల్లె సేవకు 'ఎన్‌ఎస్‌ఎస్' వలంటీర్లు
- ఎంజీయూ పరిధిలో 165 యూనిట్లు
- సేవలో తరిస్తున్న 17వేల మందికి పైగా విద్యార్థులు
- మార్చి వరకు ప్రత్యేక శిబిరాలు

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పల్లెబాట పట్టారు. గ్రామీణుల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పించి చైతన్యం నింపేందుకు సిద్ధమయ్యారు. స్వయంగా సంఘ సేవలో పాల్గొని గ్రామీణులకు అవగాహన కల్పించనున్నారు. విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు రూపొందించిన ఈ పథకం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ ఏడాది మార్చి వరకు పల్లెల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు.

– ఎంజీయూనివర్సిటీ


నల్లగొండ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు(ఫైల్)

విద్యార్థులకు సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ సేవా పథకాన్ని (ఎన్‌ఎస్‌ఎస్)1969 సెప్టెంబర్ 24న ప్రారంభించారు. మన రాష్ట్రంలో 1979 నుంచి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విద్యాసంస్థల్లో ఎన్‌ఎస్‌ఎస్‌ను అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా 2008–09 నుంచి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ, డీగ్రీ, ఇంటర్మీడియేట్ కోర్సులకు చెందిన 165 కళాశాలల యూనిట్లలోని 17వేల మందికి పైగా విద్యార్థులు 2018 మార్చి వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా పల్లెల్లో సేవలందించనున్నారు. వర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో తొలివిడత శీతకాల శిబిరాలు ప్రారంభించారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఉద్దేశం..

నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ కలం చేతిలో పటుకుని విద్యనభ్యసించే విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చడమే ఎన్‌ఎస్‌ఎస్ ముఖ్య ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతోపాటు వివిధ వర్గాల వ్యక్తులతో మమేకమయ్యే వారికి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచడమే ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో వారం రోజుల పాటు ఉండి సామాజిక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, పరిష్కారాలు చూపుతారు. అదే విధంగా సమాజంలోని వివిధ అంశాలపై అధ్యయనం, సాంఘిక జీవనం అవవర్చుకోవడంలో కూడా ఎన్‌ఎస్‌ఎస్ పాత్ర పోషిస్తుంది.

గ్రామాల దత్తత

ఎంజీయూ పరిధిలోని 165 ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రతి యూనిట్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని సేవలు అందిస్తాయి. అదే విధంగా శిబిరాల కోసం దత్తుత గ్రామాలు కాకుండా వేరే గ్రామాలను ఎంచుకుని వెళ్తారు. సేవలో భాగంగా ముఖ్యంగా మారుమూల గ్రామాలకు ప్రాధన్యమిచ్చి ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ లేదా ప్రభుత్వ పాఠశాలలో వారం రోజులు అక్కడే ఉండి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్, పారిశుధ్యం, మూఢ నమ్మకాలు, పర్యావరణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.


శ్రమదానం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటర్లు

ఎన్‌ఎస్‌ఎస్ అందించే సేవలు..

- 'స్వచ్ఛభారత్' కార్యక్రమం, నిర్వహణపై అవగాహన.
- హరితహారంతో పాటు వివిధ సంక్షేమే పథకాలపై అవగాహన కల్పించడం.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన
- ఇంకుడు గుంతల ఏర్పాటు అవశ్యకత వివరించి అవగాహన కల్పిస్తారు.
- ఆరోగ్య శిబిరాలను నిర్వహించి రక్తదానం చేసే కార్యక్రమాలు చేపడుతారు.
- పర్యావరణానికి విస్తారంగా మొక్కలను యూనిట్ల వారీగా ఎంచుకున్న గ్రామాల్లో నాటి పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- గ్రామాల్లో అక్ష్యరాస్యత పెంచే దిశగా అవగాహన కల్పించి వాటిపై ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తారు.
- సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తారు.
- ప్రతి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అంటే ఎంజీయూ పరిధిలోని 165 యూనిట్లు అదే సంఖ్యలో ఆయా ప్రాంతాల్లో గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధికి చొరవ తీసుకుని ప్రజల్లో చైతన్యం తెస్తారు.

ప్రతి శిబిరానికి రూ.22,500 కేటాయింపు

ప్రతి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌కు శీతాకాల శిబిరాలలో భాగంగా గ్రామాల్లో వారం రోజులు సేవలు అందించేందుకు గాను రూ.22,500 ప్రభుత్వం యూనివర్సిటీ అధీనంతో అందచేస్తుంది. దీంతో పాటు ఏడాది వివిధ కార్యక్రమాల నిర్వహణకు అదనంగా మరో రూ.22వేలను అందిస్తుంది.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు అవకాశాలు

- ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌గా పనిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రవేశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ల కల్పన.
- ప్రభుత్వ నిర్వహించే గణతంత్ర్య, స్వాతంత్ర్యదిన వేడుకల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యక్రమాల్లోనూ పాల్గొనే అవకాశం లభిస్తుంది.
- ప్రత్యేక శిబిరాలైన సాహస శిక్షణ శిబిరాలకు వెళ్లి సాహస అంశాలపై శిక్షణ పొందడం.
- జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్‌ఎస్‌ఎస్ సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థులకు వివిధ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయి.

సామాజిక సేవపై అవగాహన



విద్యార్థులకు సామాజిక సేవపైనా అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం. వలంటర్లలో సేవ దృక్పథాన్ని కలిస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వాములను చేస్తాం. ఆ దిశగా ఎంజీయూ పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా వలంటీర్లు ఉన్నారు. ఉత్తమ సేవలు అందిస్తుండటంతో గతంలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు వచ్చింది. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించడంతో పాటు జీవన నైపుణ్యాలపై ప్రోత్సహిస్తాం. శిబిరాల్లో ఈ ఏడాది హరితహారం, స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తేనున్నారు. ఇప్పటికే 165 యూనిట్ల ప్రోగ్రాం అధికారులకు, వలంటర్లకు సూచనలు పంపాం.

- డాక్టర్ దోమల రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్, ఎంజీయూ

సమాజ సేవకు ఎన్‌ఎస్‌ఎస్ వేదిక



సమాజ సేవ అందించాలనే విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ మంచి వేదిక. ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరిన విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు వస్తుంది. దీంతో తన తోటి వారికి సేవ చేయాలనే తపన పెరుగుతుంది. ప్రతి కళాశాల యాజమన్యం విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులు పాల్గొని సేవలందించే దిశగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై అధ్యాయనం చేయడానికి అవకాశం లభిస్తుంది.

– డాక్టర్ చిలుకూరి రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి, నల్లగొండ

తొలి ఉపాధ్యాయురాలు

- నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన సావిత్రీబాయి పూలే
- ఆంగ్లేయుల పాలనలో.. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఘనత
- నిమ్నకుల వర్గాలకు, స్త్రీలకు విద్యా ద్వారాలు తెరిచిన ధీరవనిత
- నేడు సావిత్రీబాయి జయంతి


మనదేశపు మెట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.. నిరక్షరాస్యతపై, కులవివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన ధీర వనిత. నేటి మహిళలకు ఆమె స్ఫూర్తి. ఆమే సావిత్రీబాయి పూలే. నాడు స్త్రీలను సమాజం హీనంగా చూసేది. అంతే కాదు బాల్య వివాహం, సతీసహగమనం లాంటి వివిధ సామాజిక జాఢ్యాలతో కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని మేల్కొల్పడానికి భువిపై అరుదెంచిన ధీశాలి ఆమె. విద్య ద్వారా మహిళల్లో సామాజిక చైతన్యంతో పాటు, నిరక్షరాస్యులైన వయోజన స్త్రీల ఇళ్లకు తిరిగి పాఠశాలకు తీసుకెళ్లి విద్యాబుద్ధులు నేర్పించిన సంస్కర్త. ఈమె ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి. బాలికల విద్య కోసం, అంటరాని కులాల అభ్యున్నతి కోసం, స్త్రీల హక్కుల కోసం అంతులేని పోరాటం చేసిన సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కథనం..

– భానుపురి

మహారాష్ట్రలో పూణా సమీపంలోని సతారా జిల్లా కందాల తాలూకాలోని నయిగావ్‌లో 1831 జనవరి 3న ఖండోజీ, లక్ష్మీబాయ్ దంపతులకు మొదటి సంతానంగా సావిత్రీబాయి జన్మించింది. మాలి అనే వెనుకబడిన కుటుంబంలో ఆమె జన్మించింది. ఆమెకు ముగ్గురు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ఆమెకు 9వ ఏటే జ్యోతిరావుపూలేతో వివాహం కుదిరింది. అప్పుడు పూలే వయసు 13 ఏళ్లు. సావీత్రి బాయ్ తల్లి తను చిన్నగా ఉన్నప్పుడే మరణించింది. 1847లో నిర్మల్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి పట్టా పొందింది. 1848 జనవరి 1తేదీన తొలి ఉపాధ్యాయురాలిగా దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపజేసుకుంది. 1890 నవంబర్ 28న తన భర్త పూలే మరణం తనను కుంగదీసింది. సత్యశోధక్ సమాజ్ సంస్థ సేవల్లో భాగంగా ఆమె 1897లో ప్లేగు ప్రబలిన ప్రాంతాల్లో రోగులకు అహర్నిశలు సేవలు చేసింది. చివరకు ఆమె అనారోగ్యానికి గురై 1897 మార్చి 10 తేదీన తుది శ్వాస విడిచింది.

వివాహం.. విద్యాభ్యాసం..

మహాత్మ జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం జరిగింది. భర్త వద్ద రాయడం, చదవడం నేర్చుకొని పాఠాల బోధన పద్ధతులను, బోధించే సమయంలో పాటించాల్సిన మెళకువలు నేర్చుకొని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఆనాడే చేరింది. 1848వ సంవత్సరంలో మైనార్టీ, షెడ్యూల్ తెగల పిల్లలకు అనేక ప్రాథమిక పాఠశాలలను పూణేలోనే స్థాపించారు. దళితుల్ని ముట్టుకోవడమే అంటరానితనంగా భావించే వారిలో మార్పు తీసుకోవరాడానికి ఆమె విద్యాబోధన ఆ రోజుల్లో ఎంతగానో దోహదపడింది. నూతన అలోచనలు, సాంఘిక, సాంస్కృతిక విలువలతో కూడిన విద్య సమాజానకి అవసరమని ఆమె అ నాడే విశ్వసించింది. మహిళా కార్మిక యూనయన్ స్థాపించి అనేక మంది మహిళలకు వారి సమర్థతలను, స్థోమతను బట్టి ఉపాధి మార్గాలు చూపెట్టింది. వారికి అనేక రకాలుగా జీవన భృతిని కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. గ్రేట్ సావిత్రీ బాయ్ పూలే అని పలువురు ప్రముఖుల చేత కితాబు పొందింది.



మహిళామండలి స్థాపన

మహిళల్లో చైతన్యం, మానవ హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక రుగ్మతలపై ప్రజలను అనేక రకాలగా సావిత్రీబాయి జాగరూకులను చేసింది. ముంబై, పుణేలో క్షౌర వృత్తిదారులతో సమ్మెలు చేయించి వారిలో ఐక్యతాభావాన్ని నెలకొల్పింది. అప్పటికే తన భర్త జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షను రూపుమాపడానికి సామాజిక ఉద్యమానికి నడుం కట్టిండు.

1876–1898 మధ్య కాలంలో తన భర్త తో కలిసి సావిత్రీబాయి ఈ సామాజిక ఉద్యమంలో చురుకగా పాల్పంచుకుంది. ఈ ఉద్యమంలో బాగంగా వారు అనేక ప్రాంతాల్లో ఉచిత భోజన సదుపాయాన్ని వివిధ మారుమూల ప్రాంతాల్లో అందించడంలో సఫలికృతులయ్యారు.

ధీరత్వానికి ప్రతీక..

సావిత్రీబాయి ఏ పని చేపట్టినా దాన్ని తుదకంటూ నేరవేర్చే వరకు పట్టు విడిచేది కాదు. అలాంటి పోరాటపటిమ, స్ఫూర్తిని తన భర్త జ్యోతిరావు పూలే నుంచే పొందిందనడంలో అతిశయోక్తి లేదు. పాఠశాలలో బోధించటానికి వెళ్లినపుడు కొందరు సావిత్రీబాయిపై రాళ్ల దాడి చేశారు. కొన్నిసార్లు ముఖంపై ఉమ్మేసి అనేక రకాలుగా వేధించేవారు. ఇలా ఎన్నో సార్లు వేధించినా వెరవకుండా పేదల జీవితాల్లో అక్షరజ్యోతిని వెలిగించాలని సంకల్పించుకున్న పట్టుదలతో ముందుకు సాగేది సావిత్రీ బాయ్.

డ్రమ్‌సీడర్ పొలం సూపర్

- నేరుగా వరి నారు విత్తవచ్చు
- తక్కువ నీరు.. తక్కువ ఖర్చు
- కూలీల కొరత సమస్యకు చెక్
- సరైన పద్ధతులతో అధిక లాభాలు



డ్రమ్‌సీడర్‌తో నేరుగా వరి విత్తే పద్ధతి

డ్రమ్‌సీడర్ సాగుతో అధిక లాభాలు పొందివచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సాగు ద్వారా నీటితో పాటు, కూలీల సమస్యను అధిగమించొచ్చని చెబుతున్నారు. సరైన పద్ధతులు పాటించడంతో అధిక దిగుబడులు పొంది లాభాలు ఆర్జించవచ్చని సూచిస్తున్నారు. డ్రమ్‌సీడర్ ఉపయోగిస్తే సాలుకు సాలుకు నడుమ 20 సెంటీమీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 10 సెంటీమీటర్లు, ఎడం ఉండేట్లు విత్తుకోవడానికి వీలవుతుంది. ఇలా చేయడం వల్ల సాళ్ల మధ్య కలుపుతీసే యంత్రాన్ని నడిపి కలుపును భూమిలోకే కలియదున్ని మంచి ఫలితాన్ని పొందవచ్చు.

– మేళ్లచెర్వు/నేరేడుచర్ల

పొలాన్ని 15రోజులు ముందుగానే చదును చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి. విత్తనాలు విత్తడానికి 4రోజులు ముందు మరోసారి పొలాన్ని చదును చేసి ఎగుడు, దిగుడు లేకుండా సమానంగా చేయాలి. పొలంలో నీరు నిల్వ ఉండకుండా కేవలం బురద పదును ఉండే విధంగా చూసుకోవాలి. తదుపరి ఎకరానికి 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ ఎరువును ఆఖరి దశలో కలిపి దున్నాలి. అనంతరం సిఫారసు చేసిన నత్రజనిని 3భాగాలుగా చేసి విత్తిన 15, 35, 60 రోజులకు వేయాలి. విత్తనం విత్తే 24 గంటల ముందు పొలంలో నీటిని తీసేసి నేలను చిక్కటి బురద పొరగా ఉండేలా చేసుకోవాలి. విత్తనం విత్తే ముందు పొలంలో కాగితపు పొర మందం నీరుండేలా చూసుకోవాలి. ఎకరానికి 12 నుంచి 16 కిలోల వరి విత్తనాలను ఒకరోజు నీటిలో నానబెట్టి మండె కట్టాలి. విత్తనాలను 24 గంటల పాటు నీటిలో నానబెట్టి తర్వాత 24 గంటలు మండెకట్టాలి. విత్తనాల ముక్కులు పగిలి తెల్లగా మొలక కనిపించగానే విత్తుకోవాలి. తర్వాత మూడ్రోజులకొకసారి పొలంలో నీరు పెట్టుకుని తీసేయాలి. ఈ పద్ధతిని 15 రోజుల పాటు పాటించాలి. ఆ తర్వాత మొలక ఎత్తును బట్టి నీరు పొలంలో తగిన మోతాదులో నిల్వ ఉంచుకోవాలి. ఈ పద్ధతిలో ఎకరానికి 12 కిలోల విత్తనాలు సరిపోతాయి.

యంత్రం ఉపయోగించే విధానం..

మొలకెత్తిన విత్తనాలను 2/3 వంతు డ్రమ్ములో నింపాలి. డ్రమ్ మూతను మూసి లాక్ చేయాలి. డ్రమ్ సీడర్‌ను సాధారణంగా మనిషి నడిచే వేగంతో పొలంలో ఒక అంచు నుంచి సమానంగా లాగాలి. డ్రమ్‌సీడర్ రెండో గాడిని కొలమానంగా నిర్ణయించుకుని రెండోసారి డ్రమ్‌సీడర్ లాగేటప్పుడు మొదటి చక్రం డ్రమ్‌సీడర్ గాడిలో నడిపించాలి. తద్వారా సాళ్లు తేడా లేకుండా వస్తాయి. ఇలా పోవడం వల్ల సాలుకు సాలుకు మధ్య 20 సెంటీమీర్ల ఎడం ఉంటుంది. డ్రమ్‌సీడర్ రంధ్రాల ద్వారా వచ్చే విత్తనాలు సమానంగా పడుతున్నాయో లేదో అప్పడప్పుడు పరిశీలించుకోవాలి. డ్రమసీడర్‌లో విత్తన మోతాదు లెవల్ 1/4 వరకు వచ్చినప్పుడు తిరిగి విత్తనాలను నింపాలి.



డ్రమ్ సీడర్‌లో వరి విత్తనాలు పోస్తున్న దృశ్యం

ప్రయోజనాలు..

కూలీల ఖర్చు ఉండదు. విత్తనాలు సమానంగా విత్తితే మొక్కల సాంద్రత సమానంగా ఉంటుంది. విత్తన మోతాదు 50 శాతం తగ్గుతుంది. పంట 10 రోజుల ముందు పక్వతకు వస్తుంది. ఇద్దరు వ్యక్తులు రోజుకు రెండు ఎకరాలలో విత్తుకోవచ్చు. డ్రమ్ సీడర్‌తో ఖర్చు తక్కువ రావడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు.



డ్రమ్ సీడర్ ద్వారా నాటు వేసిన పొలం

డ్రమ్‌సీడర్‌తో లాభాలు అధికం



డ్రమ్‌సీడర్ విధానంలో రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. విత్తనంలో పొదుపు, నారు పెంచడం, నాటడం వంటి ఖర్చులుండవు. ఎకరాకు రూ.2500 నుంచి 3000 వరకు ఆదా అవుతుంది. నీటిని కూడా ఆరుతడుల పద్ధతిలో పెట్టుకోవచ్చు. కోనోవీడర్ ద్వారా కలుపును నివారించవచ్చు. వరి దుబ్బు కూడా అధికంగా పెరుగుతుంది. వరి పంట నాటు పద్ధతి కంటే ముందే కోత దశకు వస్తుంది. కనీసం రెండు నుంచి నాలుగు బస్తాల అధిక దిగుబడి వస్తుంది.

–పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయాధికారి, మేళ్లచెర్వు మండలం, సూర్యాపేట జిల్లా

జైకిసాన్


వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు

- తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి
- పంట మార్పిడి, లాభదాయకం

అతివృష్టి, అనావృష్టి కారణంగా వచ్చే నష్టాలను అధిగమించాలంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు. ప్రతి రైతు వారి ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందులు మోతాదుకు మించి వినియోగించి పెట్టుబడులు పెంచుకుంటున్నారు. పంట మార్పిడి, పెట్టుబడుల విధానాల్లో మార్పు, తగు సూచనలు పాటిస్తే ఏ పంటలోనైనా అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచిస్తున్నారు. వరి మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేసి లాభాలు గడించవచ్చునంటున్నారు.

– కోదాడ టౌన్

ఇటీవల కాలంలో దున్నకుండానే పంటల సాగు (జీరో టిల్లేజి)పద్ధతి రైతుల్లో చాలా ప్రాచుర్యం పొందుతుంది. ఈ పద్ధతిలో వానాకాలం వరి పంట కోసిన తరువాత పొలంలో వరి కొయ్యకాళ్ల పైనే దున్నకుండానే పదును, అదును చూసుకొని మొక్కజొన్న విత్తనాలు నేరుగా విత్తుకోవాలి. ఈవిధానంలో రైతులకు ఎకరాకు రూ.1400 వరకు దున్నకం ఖర్చులు అదా అవడమే కాకుండా నెల రోజుల పంటకాలం కలిసోస్తుంది. దీంతో పాటు నీటిని ఆదా చేయవచ్చు. ఒక ఎకరం వరి పంట పండించే నీటితో రెండున్నర ఎకరాలు మొక్కజొన్న పండించవచ్చు.



మొక్కజొన్న సాగులో పాటించాల్సిన పద్ధతులు..

- మొక్కజొన్నను నవంబర్, డిసెంబర్ నెలల అనంతరం (వరికొతల తర్వాత) విత్తుకోవాలి.
- వరికోసిన తరువాత నేలలో తగినంత తేమ లేకపోతే ఒక తేలిక పాటి తడి ఇచ్చి మొక్కజొన్న విత్తనాలను విత్తుకోవాలి.
- తాడును ఉపమోగించి కానీ లేదా విత్తనం వేసే యంత్రంతో గానీ వరుసకు వరుసకు మధ్య 75 లేదా 60 సెంటీమీటర్లు మొక్కకు మొక్కకు మధ్య 20 లేదా 25 సెం.మీ. ఉండే విధంగా విత్తుకోవాలి.
- మిగతా యాజమాన్య పద్ధతులు ముఖ్యంగా ఎరువులు, సస్యరక్షణ సాధారణ రబీ మొక్కజొన్న పంటకు ఆచరించినట్లుగానే వరి మాగాణుల్లో సాగు చేసిన మొక్కజొన్నకు వాడాలి.
- వరి మాగాణుల్లో కలుపు ఎక్కువగా వస్తుంది. దీని నివారణకు ఎకరాకు 1.0 కిలోల అట్రజన్ 50 శాతం పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిసేలా పిచికారీ చేయాలి.
- వరి దుబ్బులు చిగురు వేయకుండా పారాక్వాట్ 1.0 లీటరు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తే ముందు లేదా విత్తిన వెంటనే పిచికారీ చేయాలి. సగం మోతాదు అట్రజన్ +సగం మోతాదు పారాక్వాట్ కలిపి పిచికారీ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

పంట కోత దశ

పంట కొతకు వచ్చినపుడు కంకులు లేదా బుట్టలపై పొరలు ఎండినట్లు కనిపిస్తాయి. బాగా ఎండిన కండెలు మొక్కలపై కిందికి వేలాడుతూ కనిపిస్తాయి. కండెలలోని గింజలను వేలి గోరుతో నొక్కినపుడు చాలా గట్టిగా ఉండి నొక్కులు ఏర్పడవు. అంతేకాకుండా బుట్టలోని గింజలను తీసి అడుగుబాగం పరీక్షిస్తే (కొన్ని రకాలకు) ఒక నల్లని చార ఉండటం గమనించవచ్చు. ఈ దశలో గింజలో సుమారుగా 25–30 శాతం తేమ ఉంటుంది. కండెలను మొక్కల నుంచి వేరు చేసి గింజలలో తేమ శాతం12–15 వచ్చేవరకు 3–4 రోజులు ఎండలో బాగా ఆరబెట్టాలి.

పేలాల రకం వేసినపుడు గింజలో 30–35శాతం తేమ ఉండినప్పుడే కండెలు కోసి ఎండలో ఆరబెట్టాలి. ఎండలో ఆరబెడితే సరైన పేలాలుగా మారక గింజ పగిలి నాణ్యత తగ్గుతుంది. తీపి రకం వేసినపుడు గింజ పాలుపోసుకునే దశలో కండెలు కోసుకోవాలి. బేబీకార్న్ కొరకు పీచు వచ్చిన 1లేదా 2 రోజుల్లో కోసుకోవాలి. ఆలస్యం చేస్తే బెండులో పీచు శాతం పెరిగి నాన్యత తగ్గుతుంది. మొక్కజొన్న పశువుల మేత కొరకు వేసినప్పుడు 50శాతం పూత దశలో పైరును కొయ్యాలి. ఈ దశలో కంకులను నూర్పిడి చేసేందుకు (గింజలను బుట్ట నుంచి వేరు చేయుట) ట్రాక్టర్‌తో నడిచే నూర్పిడి యంత్రం లేదా కరెంటుతో నడిచే నూర్పిడి యంత్రాలను ఉపమోగించవచ్చు. నూర్పిడి తరువాత 2–3 రోజులు ఎండలో అరబెట్టి, శుద్ధి చేసి గోనె సంచుల్లో గానీ లేదా పాల్తిన్ సంచుల్లో కానీ భద్రపరిచి చల్లని తక్కువ తేమ గల ప్రాంతాల్లో నిల్వ చేయాలి.

నీరు తక్కువుంటే మొక్కజొన్నే మేలు



నీరు తక్కువగా ఉన్న మాగాణుల్లో మొక్కజొన్న సాగు చేయడం మేలు. ఎకరానికి 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మద్దతు ధర రూ.1425 ఉంది. ప్రభుత్వం మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై అందజేస్తుంది. ప్రైవేటు హైబ్రీడ్ విత్తనాలు వాడుకొని 5 నుంచి 6 తడులు నీటిని అందించగలిగితే ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చు.

– జానీమియా, వ్యవసాయాధికారి. నడిగూడెం మండలం, సూర్యాపేట జిల్లా

చైతన్య దివిటీలు

- పల్లె సేవకు 'ఎన్‌ఎస్‌ఎస్' వలంటీర్లు
- ఎంజీయూ పరిధిలో 165 యూనిట్లు
- సేవలో తరిస్తున్న 17వేల మందికి పైగా విద్యార్థులు
- మార్చి వరకు ప్రత్యేక శిబిరాలు

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పల్లెబాట పట్టారు. గ్రామీణుల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పించి చైతన్యం నింపేందుకు సిద్ధమయ్యారు. స్వయంగా సంఘ సేవలో పాల్గొని గ్రామీణులకు అవగాహన కల్పించనున్నారు. విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు రూపొందించిన ఈ పథకం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ ఏడాది మార్చి వరకు పల్లెల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు.

– ఎంజీయూనివర్సిటీ



నల్లగొండ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు(ఫైల్)

విద్యార్థులకు సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ సేవా పథకాన్ని (ఎన్‌ఎస్‌ఎస్)1969 సెప్టెంబర్ 24న ప్రారంభించారు. మన రాష్ట్రంలో 1979 నుంచి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని విద్యాసంస్థల్లో ఎన్‌ఎస్‌ఎస్‌ను అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా 2008–09 నుంచి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉన్న పీజీ, డిగ్రీ, ఇంటర్మీడియేట్ కోర్సులకు చెందిన 165 కళాశాలల యూనిట్లలోని 17వేల మందికి పైగా విద్యార్థులు 2018 మార్చి వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా పల్లెల్లో సేవలందించనున్నారు. వర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో తొలివిడత శీతకాల శిబిరాలు ప్రారంభించారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఉద్దేశం..

నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ కలం చేతిలో పటుకుని విద్యనభ్యసించే విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చడమే ఎన్‌ఎస్‌ఎస్ ముఖ్య ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతోపాటు వివిధ వర్గాల వ్యక్తులతో మమేకమయ్యే వారికి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచడమే ప్రధాన ఉద్దేశం. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో వారం రోజుల పాటు ఉండి సామాజిక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించి, పరిష్కారాలు చూపుతారు. అదే విధంగా సమాజంలోని వివిధ అంశాలపై అధ్యయనం, సాంఘిక జీవనం అవవర్చుకోవడంలో కూడా ఎన్‌ఎస్‌ఎస్ పాత్ర పోషిస్తుంది.

గ్రామాల దత్తత

ఎంజీయూ పరిధిలోని 165 ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రతి యూనిట్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని సేవలు అందిస్తాయి. అదే విధంగా శిబిరాల కోసం దత్తుత గ్రామాలు కాకుండా వేరే గ్రామాలను ఎంచుకుని వెళ్తారు. సేవలో భాగంగా ముఖ్యంగా మారుమూల గ్రామాలకు ప్రాధన్యమిచ్చి ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ లేదా ప్రభుత్వ పాఠశాలలో వారం రోజులు అక్కడే ఉండి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్, పారిశుధ్యం, మూఢ నమ్మకాలు, పర్యావరణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.



శ్రమదానం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటర్లు

ఎన్‌ఎస్‌ఎస్ అందించే సేవలు..

- 'స్వచ్ఛభారత్' కార్యక్రమం, నిర్వహణపై అవగాహన.
- హరితహరంతో పాటు వివిధ సంక్షేమే పథకాలపై అవగాహన కల్పించడం.
- వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన
- ఇంకుడు గుంతల ఏర్పాటు అవశ్యకత వివరించి అవగాహన కల్పిస్తారు.
- ఆరోగ్య శిబిరాలను నిర్వహించి రక్తదానం చేసే కార్యక్రమాలు చేపడుతారు.
- పర్యావరణానికి విస్తారంగా మొక్కలను యూనిట్ల వారీగా ఎంచుకున్న గ్రామాల్లో నాటి పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- గ్రామాల్లో అక్ష్యరాస్యత పెంచే దిశగా అవగాహన కల్పించి వాటిపై ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తారు.
- సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తారు.
- ప్రతి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అంటే ఎంజీయూ పరిధిలోని 165 యూనిట్లు అదే సంఖ్యలో ఆయా ప్రాంతాల్లో గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధికి చొరవ తీసుకుని ప్రజల్లో చైతన్యం తెస్తారు.

ప్రతి శిబిరానికి రూ.22,500 కేటాయింపు

ప్రతి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌కు శీతాకాల శిబిరాలలో భాగంగా గ్రామాల్లో వారం రోజులు సేవలు అందించేందుకు గాను రూ.22,500 ప్రభుత్వం యూనివర్సిటీ అధీనంతో అందచేస్తుంది. దీంతో పాటు ఏడాది వివిధ కార్యక్రమాల నిర్వహణకు అదనంగా మరో రూ.22వేలను అందిస్తుంది.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు అవకాశాలు

- ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌గా పనిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రవేశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ల కల్పన.
- ప్రభుత్వ నిర్వహించే గణతంత్ర్య, స్వాతంత్ర్యదిన వేడుకల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యక్రమాల్లోనూ పాల్గొనే అవకాశం లభిస్తుంది.
- ప్రత్యేక శిబిరాలైన సాహస శిక్షణ శిబిరాలకు వెళ్లి సాహస అంశాలపై శిక్షణ పొందడం.
- జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్‌ఎస్‌ఎస్ సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థులకు వివిధ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయి.

సామాజిక సేవపై అవగాహన



విద్యార్థులకు సామాజిక సేవపైనా అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం. వలంటర్లలో సేవ దృక్పథాన్ని కలిస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వాములను చేస్తాం. ఆ దిశగా ఎంజీయూ పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా వలంటీర్లు ఉన్నారు. ఉత్తమ సేవలు అందిస్తుండటంతో గతంలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు వచ్చింది. విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పించడంతో పాటు జీవన నైపుణ్యాలపై ప్రోత్సహిస్తాం. శిబిరాల్లో ఈ ఏడాది హరితహరం, స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తేనున్నారు. ఇప్పటికే 165 యూనిట్ల ప్రోగ్రాం అధికారులకు, వలంటర్లకు సూచనలు పంపాం.

- డాక్టర్ దోమల రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్, ఎంజీయూ

సమాజ సేవకు ఎన్‌ఎస్‌ఎస్ వేదిక



సమాజ సేవ అందించాలనే విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ మంచి వేదిక. ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరిన విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు వస్తుంది. దీంతో తన తోటి వారికి సేవ చేయాలనే తపన పెరుగుతుంది. ప్రతి కళాశాల యాజమన్యం విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులు పాల్గొని సేవలందించే దిశగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై అధ్యాయనం చేయడానికి అవకాశం లభిస్తుంది.


– డాక్టర్ చిలుకూరి రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి, నల్లగొండ

తొలి ఉపాధ్యాయురాలు

మనదేశపు మెట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.. నిరక్షరాస్యతపై, కులవివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన ధీర వనిత. నేటి మహిళలకు ఆమె స్ఫూర్తి. ఆమే సావిత్రీబాయి పూలే. నాడు స్త్రీలను సమాజం హీనంగా చూసేది. అంతే కాదు బాల్య వివాహం, సతీసహగమనం లాంటి వివిధ సామాజిక జాఢ్యాలతో కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని మేల్కొల్పడానికి భువిపై అరుదెంచిన ధీశాలి ఆమె. విద్య ద్వారా మహిళల్లో సామాజిక చైతన్యంతో పాటు, నిరక్షరాస్యులైన వయోజన స్త్రీల ఇళ్లకు తిరిగి పాఠశాలకు తీసుకెళ్లి విద్యాబుద్ధులు నేర్పించిన సంస్కర్త. ఈమె ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే సతీమణి. బాలికల విద్య కోసం, అంటరాని కులాల అభ్యున్నతి కోసం, స్త్రీల హక్కుల కోసం అంతులేని పోరాటం చేసిన సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కథనం..

– భానుపురి

- నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన సావిత్రీబాయి పూలే
- ఆంగ్లేయుల పాలనలో.. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఘనత
- నిమ్నకుల వర్గాలకు, స్త్రీలకు విద్యా ద్వారాలు తెరిచిన ధీరవనిత
- నేడు సావిత్రీబాయి జయంతి



మహారాష్ట్రలో పూణా సమీపంలోని సతారా జిల్లా కందాల తాలూకాలోని నయిగావ్‌లో 1831 జనవరి 3న ఖండోజీ, లక్ష్మీబాయ్ దంపతులకు మొదటి సంతానంగా సావిత్రీబాయి జన్మించింది. మాలి అనే వెనుకబడిన కుటుంబంలో ఆమె జన్మించింది. ఆమెకు ముగ్గురు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ఆమెకు 9వ ఏటే జ్యోతిరావుపూలేతో వివాహం కుదిరింది. అప్పుడు పూలే వయసు 13 ఏళ్లు. సావిత్రి బాయ్ తల్లి తను చిన్నగా ఉన్నప్పుడే మరణించింది. 1847లో నిర్మల్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి పట్టా పొందింది. 1848 జనవరి 1తేదీన తొలి ఉపాధ్యాయురాలిగా దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపజేసుకుంది. 1890 నవంబర్ 28న తన భర్త పూలే మరణం తనను కుంగదీసింది. సత్యశోధక్ సమాజ్ సంస్థ సేవల్లో భాగంగా ఆమె 1897లో ప్లేగు ప్రబలిన ప్రాంతాల్లో రోగులకు అహర్నిశలు సేవలు చేసింది. చివరకు ఆమె అనారోగ్యానికి గురై 1897 మార్చి 10 తేదీన తుది శ్వాస విడిచింది.

వివాహం.. విద్యాభ్యాసం..

మహాత్మ జ్యోతిరావు పూలేతో 1840లో వివహం జరిగింది. భర్త వద్ద రాయడం, చదవడం నేర్చుకొని పాఠాల బోధన పద్ధతులను, బోధించే సమయంలో పాటించాల్సిన మెళకువలు నేర్చుకొని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఆనాడే చేరింది. 1848వ సంవత్సరంలో మైనార్టీ, షెడ్యూల్ తెగల పిల్లలకు అనేక ప్రాథమిక పాఠశాలలను పూణేలోనే స్థాపించారు. దళితుల్ని ముట్టుకోవడమే అంటరానితనంగా భావించే వారిలో మార్పు తీసుకోవరాడానికి ఆమె విద్యాబోధన ఆ రోజుల్లో ఎంతగానో దోహదపడింది. నూతన ఆలోచనలు, సాంఘిక, సాంస్కృతిక విలువలతో కూడిన విద్య సమాజానకి అవసరమని ఆమె ఆ నాడే విశ్వసించింది. మహిళా కార్మిక యూనయన్ స్థాపించి అనేక మంది మహిళలకు వారి సమర్థతలను, స్థోమతను బట్టి ఉపాధి మార్గాలు చూపెట్టింది. వారికి అనేక రకాలుగా జీవన భృతిని కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. గ్రేట్ సావిత్రీ బాయ్ పూలే అని పలువురు ప్రముఖుల చేత కితాబు పొందింది.

మహిళామండలి స్థాపన

మహిళల్లో చైతన్యం, మానవ హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక రుగ్మతలపై ప్రజలను అనేక రకాలగా సావిత్రీబాయి జాగరూకులను చేసింది. ముంబై, పుణేలో క్షౌర వృత్తిదారులతో సమ్మెలు చేయించి వారిలో ఐక్యతాభావాన్ని నెలకొల్పింది. అప్పటికే తన భర్త జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షను రూపుమాపడానికి సామాజిక ఉద్యమానికి నడుం కట్టిండు.

1876–1898 మధ్య కాలంలో తన భర్త తో కలిసి సావిత్రీబాయి ఈ సామాజిక ఉద్యమంలో చురుకగా పాల్పంచుకుంది. ఈ ఉద్యమంలో బాగంగా వారు అనేక ప్రాంతాల్లో ఉచిత భోజన సదుపాయాన్ని వివిధ మారుమూల ప్రాంతాల్లో అందించడంలో సఫలీకృతులయ్యారు.

ధీరత్వానికి ప్రతీక..

సావిత్రీబాయి ఏ పని చేపట్టినా దాన్ని తుదకంటూ నేరవేర్చే వరకు పట్టు విడిచేది కాదు. అలాంటి పోరాటపటిమ, స్ఫూర్తిని తన భర్త జ్యోతిరావు పూలే నుంచే పొందిందనడంలో అతిశయోక్తి లేదు. పాఠశాలలో బోధించటానికి వెళ్లినపుడు కొందరు సావిత్రీబాయిపై రాళ్ల దాడి చేశారు. కొన్నిసార్లు ముఖంపై ఉమ్మేసి అనేక రకాలుగా వేధించేవారు. ఇలా ఎన్నో సార్లు వేధించినా వెరవకుండా పేదల జీవితాల్లో అక్షరజ్యోతిని వెలిగించాలని సంకల్పించుకున్న పట్టుదలతో ముందుకు సాగేది సావిత్రీ బాయ్.

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL


K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots \ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots . + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots . x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots\ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots . (r+1)x^2 + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots \infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!} \ldots . \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\ldots \infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . \infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots \infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{C_{\frac{n}{2}}}$]

i.e., 22 c = 22_{cr}

$\frac{22^{11}}{2_1}$

22 c_{11} = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}}$ = 78

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{I_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots . + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots . + C_nx^n$

Put x= 2

$(1+2)^n = C_0 + C_1 2 + C_2 2^2 + \ldots\ldots\ldots + C_n 2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots . + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots . . + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots . . + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots . . + a_{2n}x^{2n}$ ………….. (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots . . + a_{2n\rightarrow} \ldots\ldots\ldots\ldots . (2)$

Put x = -1 in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots . . + a_{2n} \ldots\ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots . + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17 - 1)\cdot 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots . + {}^nC_{n-1}17) - 2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots . + {}^nC_{n-1}17)] - 2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ ${}^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots .$ ……… ∞

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots \infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots \infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ….(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ….(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ….(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots . (iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots . (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th} , $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax - \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మంత్రిని కలిసిన సాగర్ టీఆర్ఎస్ నాయకులు

హాలియా, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సర వేడులను పురస్కరించుకొని నాగార్జున సాగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు మంగళవారం సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎంసీ కోటిరెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కేవీ రామారావు, అంకతి వెంకటరమణ, అల్లి పెద్దిరాజులు మంత్రికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దేవరకొండలో ఒకరోజు వైద్యసేవల బంద్

దేవరకొండ, నమస్తేతెలంగాణ : కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆలిండియా మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం దేవరకొండ పట్టణంలో వైద్యులు ఒకరోజు వైద్య సేవలను నిలిపివేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అత్యవసర మినహా ఇతర వైద్య సేవలను నిలిపివేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలిండియా మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ దూదిపాళ వేణుధర్‌రెడ్డి మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం వలన భవిష్యతులో వైద్యం రంగం ప్రమాదంలో పడుతుందని, సామాన్య ప్రజలకు వైద్యం అందదన్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కొనసాగించాలని వైద్యులు డిమాండ్ చేశారు. వైద్యసేవలలో రాజకీయ జోక్యం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేసిన బిల్లులో సవరణలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైద్యులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో వైద్యులు రాములునాయక్, కృష్ణ, మోతిలాల్, రవి, అశోక్‌కుమార్, జవహర్‌లాలు, బాబురాం తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు దూదిపాళ వేణుధర్‌రెడ్డి

నేడు హాలియా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంసీ కోటిరెడ్డి, పాల్గొన్న నాయకులు

హాలియా, నమస్తే తెలంగాణ: హాలియా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సావిత్రమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎంసీ కోటిరెడ్డి తెలిపారు. హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంగళవారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీతమ్మ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు కేవీ రామారావు, కర్నాటి విజయభాస్కర్‌రెడ్డి, అనంతరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మిట్టపల్లి లోకనాథం, వీరమళ్ల వెంకన్న, కంచుకొమ్మల నర్సింహ, దుబ్బ శివాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు


కళాకారుల వేషధారణలతో నిర్వహిస్తున్న అయ్యప్ప ఊరేగింపు

డిండి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండోరోజైన మంగళవారం సకల దేవతలకు రుద్రాభిషేకం, ధూప, దీప, నైవేద్యం, రతి మంత్రపుష్పం, లక్ష కుంకుమార్చన, అష్టలక్ష్మీ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు, మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కళాకారులు వివిధ దేవతల వేషధారణలతో అయ్యప్ప స్వామిని ఊరేగించారు. కార్యక్రమంలో గురుస్వాములు విష్ణు, శ్రీపతిరావు, మల్లేష్, గురుస్వాములు కృష్ణ, కేశవులు, కోట్ల మధు, రమేష్, శ్రీనివాసాచారి, సాలయ్య, రాంబాబు, దుర్గాప్రసాద్, వెంకటయ్య, రామస్వామి, ప్రభాకర్, జైపాల్, శేఖర్, పద్మ, చంద్రకళ, ప్రేమలత, రత్నకుమారి, యాదమ్మ, రాధిక, మాధవి, హైమావతి, హేమలత, లలితమ్మ, సంధ్య, విద్య, సౌజన్య, గీత పాల్గొన్నారు.

దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : పేద విద్యార్థులు దాతలు అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని మండల విద్యాధికారి బాలాజీనాయక్ సూచించారు. త్రిపురారం మండల కేంద్రానికి చెందిన నిడమనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి అభ్యసిస్తున్న 65 మంది విద్యార్థులకు విరాళంగా ఇచ్చిన పరీక్ష ప్యాడు, పెన్నులను ఎంఈఓ బాలాజీనాయక్ మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దాత అనుముల శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, యాకయ్య, శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మన్ పల్లెబోయిన సైదులు, అనుముల సుధాకర్‌రెడ్డి, అనుముల భగవాన్‌రెడ్డి, గణపతి వెంకన్న, గొట్టిముక్కల నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా బోట్లు నడుపొద్దు

● ఎఫ్ఆర్ఓ సర్వేశ్వర్

నేరేడుగొమ్ము (చందంపేట) : అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా సాగర్ వెనుక జలాల్లో బోట్లు నడిపితే చర్యలు తప్పవని ఎఫ్ఆర్ఓ సర్వేశ్వర్ హెచ్చరించారు. నేరేడుగొమ్ము మండలంలోని వైజాగ్ కాలనీ, గువ్వలగుట్ట, పొగిళ్ల, నక్కదుబ్బ తండాలకు చెందిన మత్స్యకారులకు మంగళవారం నోటీసులు అందజేశారు. మర బోట్లు ఉన్నవారు రాత్రి సమయంలో సబ్సిడీ గొర్రెలను బోట్ల ద్వార తరలిస్తున్నారని, అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి సమయంలో వెనుక జలాల్లో బోట్లు నడిపితే అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని అన్నారు. రాత్రి సమయంలో వైజాగ్ కాలనీ, పొగిళ్ల సమీపంలో బోట్ల తనిఖీకి అటవీ శాఖ సిబ్బందిని నియమిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గొర్రెలను ఆంధ్రా ప్రాంతానికి చెందిన దళారులు కొనుగోలు చేసుకొని రహస్యంగా తరలిస్తున్నారని అన్నారు. ఈ విషయమై పోలీస్ అధికారుల అనుమతి తీసుకున్నామని చెప్పారు. మత్స్యకారులు చేపలను వేటాడాలే తప్ప అక్రమంగా అక్రమ రవాణాలు చేయరాదని హెచ్చరించారు. ముందస్తుగా నోటీసులు అందించి అనంతరం తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ రేంజర్ రమేష్, అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

గ్రామజ్యోతితో సంపూర్ణాభివృద్ధి

● అనుముల సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్

హాలియా, నమస్తే తెలంగాణ: గ్రామజ్యోతి పథకం ద్వారా గ్రామంలో సంపూర్ణాభివృద్ధి జరుగుతుందని అనుముల గ్రామ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ అన్నారు. హాలియా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. పర్యావరణ ప్రకృతి కలుషితం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సందర్భంగా గ్రామ పంచాయితీకి సంబంధించిన ఆదాయ, వ్యయాలపై చర్చించి అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు చెరుపల్లి ముత్యాలు, మాకమళ్ల జంగయ్య, జటావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, స్థానిక నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు వర్కాల మల్లారెడ్డి, పాదిలి విశాలక్ష్మి, కృష్ణ, సుంకరి హన్మంతరావు, అన్నెపాక శ్రీనివాస్, చింతల చంద్రారెడ్డి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమై నదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాం గం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజే స్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్ద రిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచే స్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబ డతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టి వేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్తాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమై నది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమి స్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సల హాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయి దా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామి నేట్ చేస్తాడు.


5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హ తలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధి కారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
  ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతిత పాల మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధి కారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరిం చారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00

ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00

విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల– ములుగు
బాలాజీ– చేర్యాల్
వెంకటేశ్వర– ఏటూరునాగారం
సూర్యా కళామందిర్– నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా– కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్– సూర్యాపేట్
వెంకటేశ్వర – కోదాడ
వెంకటేశ్వర – పెబ్బేరు
తారసినిమా – మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల– భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ – కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ– మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	**గోకుల్** - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	**పద్మావతి** - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	**భ్రమరాంభ** - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	**గణేష్** - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	**శ్రీలత** - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	**సుష్మ** - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	**ASIAN స్వప్న** 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	**వైజయంతి** - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	**శ్రీకృష్ణ** - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	**గెలాక్సీ** - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	**కృష్ణ** సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	**లక్ష్మి** కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	**సాయిరంగ** - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	**SV సినీపార్క్** - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	**శివరంజని** - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	**సెన్సేషన్** సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	**BR హైటెక్** - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	**వెంకటేశ్వర** - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	**జ్యోతి** - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	**శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		**జగదాంబ** - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	**కృష్ణ** సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

పక్కాగా.. ప్రణాళికతో...

- 563 రెవెన్యూ గ్రామాల్లోనూ భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి
- 70 బృందాలు.. 100 రోజులు.. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహణ
- ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక పంపించిన జిల్లా యంత్రాంగం
- రేపటి నుంచి ఈనెల 20వరకు అన్ని రికార్డులూ పునఃపరిశీలన
- జేసీ, డీఆర్‌ఓ, ఆర్డీఓ నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు
- ఆన్‌లైన్‌లో ప్రక్షాళన, ఆ తర్వాత మ్యాన్యువల్ పహాణీల పనులు

నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ: దాదాపు వందేండ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం భూ రికార్డుల ప్రక్షాళన జిల్లాలో విజయవంతంగా పూర్తయింది. మొత్తం 17,07,111.36ఎకరాల భూ విస్తీర్ణం కలిగిన జిల్లాలో మొత్తానికి మొత్తం భూ రికార్డులను వంద రోజుల్లో రెవెన్యూ యంత్రాంగం పరిశీలించింది. 31మండలాల్లో 566రెవెన్యూ గ్రామాలు కలిగిన మన జిల్లాలో గతేడాది సెప్టెంబర్ 15న 70రెవెన్యూ బృందాలతో పట్టాదారులకు 1బీ పహాణీల పంపిణీతో రికార్డుల ప్రక్షాళన ప్రారంభమైంది. పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్ జలాశయంలో ముంపునకు గురైన విజయపురి నార్త్, సుంకిశాల, నందికొండ మినహా మిగిలిన 563గ్రామాల్లోనూ ముమ్మరంగా రికార్డులను రెవెన్యూ అధికారులు ప్రక్షాళన చేశారు. వాస్తవానికి, రికార్డులకు పొంతన కుదురుస్తూ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తప్పిదాలను సరి చేస్తూ పూర్తిగా ఇదే కార్యక్రమంలో మునిగిపోయారు. డిసెంబర్ 25నాటికి మొత్తం 100రోజుల్లోనే జిల్లాలో వివాదాస్పద భూములు 96078.39 ఎకరాలు మిగిలిన అన్ని భూముల పరిధిలోనూ ప్రక్షాళనను పూర్తి చేశారు. అన్ని గ్రామాల లెక్కలను సరి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక సైతం రెండు రోజుల కిందట పంపించారు.

లెక్క తేలనిది 96078.39 ఎకరాలు మాత్రమే...

మొత్తం 16,56,583.20ఎకరాల భూమిని భూ రికార్డుల ప్రక్షాళనలో పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం.. 15,60,504.21 ఎకరాల భూ రికార్డులను సరి చేసింది. ఇందులో పట్టాదార్ వ్యవసాయ భూములు 11,11,821.02 ఎకరాలు, వ్యవసాయేతర పట్టా భూములు 58.088.07 ఎకరాలుగా తేల్చింది. వీటితో పాటు ప్రభుత్వ అసైన్డ్, ప్రభుత్వ ఆస్తులు, ఖాళీ ప్రభుత్వ భూములు, అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూముల లెక్కలు సైతం పక్కాగా వివరించింది. కోర్టు వివాదాలు, రికార్డులకు వాస్తవానికి పొంతన లేకపోవడం వంటి కారణాలతో కేవలం 96,078.39 ఎకరాల లెక్క లు మాత్రమే స్పష్టంగా తేలేదు. ఈ మేరకు వాటి రికార్డుల ప్రక్షాళన పూర్తి కాలేదు. పార్ట్-బీలో చేర్చిన వీటి ప్రక్షాళన మరో దఫాలో చేపట్టనున్నారు.

తప్పిదాలు లేకుండా పునః పరిశీలన...

జిల్లాలో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం పూర్తయినప్పటికీ.. రేపటి నుంచి మరోసారి ఉన్నతస్థాయి బృందాలు రికార్డులను పరిశీలించనున్నాయి. జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి, డీఆర్‌ఓ భీమ్యా నాయక్‌తోపాటు నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీఓల నేతృత్వంలో ఒక్కో తహసీల్దార్, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులతో కూడిన బృందాలు ఇప్పటి వరకు చేపట్టిన రికార్డుల ప్రక్షాళన రికార్డులను పరిశీలిస్తాయి. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రక్షాళనలో రికార్డులను చట్టం ప్రకారమే సరి చేశారా? వాస్తవానికి, రికార్డులకు పొంతన ఉందా? వంటి అంశాలు ప్రధానంగా పరిశీలిస్తారు. ఇందుకోసం ఐదు బృందాలకు కొన్ని మండలాలను కేటాయింపు పూర్తయ్యింది.

రేపటి నుంచి ప్రక్షాళన రికార్డుల పరిశీలన



100రోజులపాటు చేపట్టిన రికార్డుల ప్రక్షాళన విజయవంతంగా పూర్తి చేశాం. అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది కృషి తోనే రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన ఈ ప్రతిష్టాత్మక పనిని దిగ్విజయంగా పూర్తి చేయగలిగాం. ఉన్నతస్థాయి అధికారుల సూచనలు, సలహాలు, అందరూ ప్రజాప్రతినిధుల సహకారం ఇందుకు ఎంతగానో ఉపకరించాయి. ఇప్పటికే 563 గ్రామాల్లో పూర్తయిన ప్రక్షాళనపై వివరాలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించాం. రేపటి నుంచి ఐదు టీమ్‌లుగా ఇప్పటివరకు చేసిన రికార్డుల ప్రక్షాళనను మరోసారి పరిశీలించనున్నాం.

– నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్, నల్లగొండ

బృందాలు రికార్డులను పరిశీలించే మండలాలు

1. **జేసీటీమ్:** పీఏ పల్లి, గుండ్లపల్లి(డిండి), తిరుమలగిరి సాగర్, తిప్పర్తి, అనుముల, చింతపల్లి, చందంపేట, నేరేడుగొమ్ము, మాడ్గులపల్లి, దామరచర్ల.
2. **డీఆర్‌ఓ టీమ్:** కనగల్, చిట్యాల, నకిరేకల్, మర్రిగూడెం, అడవిదేవులపల్లి
3. **ఆర్డీఓ, నల్లగొండ:** నల్లగొండ, కట్టంగూర్, నార్కట్‌పల్లి, శాలిగౌరారం, కేతేపల్లి, మునుగోడు, చండూరు
4. **ఆర్డీఓ, మిర్యాలగూడ:** మిర్యాలగూడ, వేములపల్లి, నిడమనూరు, త్రిపురారం, పెద్దవూర
5. **ఆర్డీఓ, దేవరకొండ:** దేవరకొండ, గుర్రంపోడు, నాంపల్లి, కొండమల్లేపల్లి

జిల్లా భూ రికార్డుల ప్రక్షాళన వివరాలు

రికార్డులు సరి చేసిన భూమి : 15,60,504.21 ఎకరాలు
ప్రక్షాళన పూర్తి కాని భూమి : 96,078.39 ఎకరాలు
ప్రక్షాళనలో రికార్డులు సరి చేసిన సర్వే నంబర్లు : 13,54,083
ప్రక్షాళన పూర్తి కాని సర్వే నంబర్లు : 86,643
రికార్డుల ప్రక్షాళనకు ముందు రైతు ఖాతాలు : 5,60,232
ప్రక్షాళనలో మార్పులు, చేర్పుల తర్వాత ఖాతాలు : 5,26,240
రికార్డుల ప్రక్షాళనలో సరి చేసిన రైతు ఖాతాలు : 4,83,830
ప్రక్షాళన పూర్తి కాని ఖాతాల సంఖ్య : 42,410

భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిన భూముల వివరాలు (ఎకరాల్లో...)

వ్యవసాయ భూమి : 11,11,821.02
వ్యవసాయేతర పట్టా భూమి : 58,088.07
ప్రభుత్వ ఆస్తుల భూములు : 147530.32
ఖాళీ ప్రభుత్వ భూమి : 657.02
అసైన్డ్ భూములు : 1,31,402.04
అటవీ భూములు : 105694.35
దేవాదాయ శాఖ భూమి : 4170.03
వక్ఫ్ భూములు : 1140.16
మొత్తం భూమి : 15,60,504.21

శిశుగృహను సందర్శించిన కలెక్టర్



చిన్నారులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నీలగిరి: జిల్లా కేంద్రంలోని శిశుగృహను కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మంగళవారం రాత్రి సందర్శించారు. శిశువుల ఆరోగ్యాలను అడిగి తెలుసుకుని వారికి కావల్సి న సదుపాయాలు వెంటనే సమకూర్చాలని పీడీని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చిన్నారుల ఆరోగ్యాలను పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో చిన్నారులు శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదమున్నందున గదిలో టెంపరేచర్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ పుష్పలత, సీడీపీఓ కృష్ణవేణి, ఎన్‌హెచ్‌ఎం కోఆర్డినేటర్ ఉమామహేశ్వరి, పిల్లల డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డీసీపీఓ లక్ష్మి, మేనేజర్ కమలాబాయ్ సోషల్ వర్కర్ రజిత, సందీప్ తదితరులు ఉన్నారు.

నేడు టీఎన్‌జీవోస్ జిల్లా కమిటీ ఎన్నిక

నీలగిరి: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు టీఎన్‌జీవోస్ భవన్‌లో బుధవారం నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి మామిడాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ ఎన్నికల పరిశీలనకు టీఎన్‌జీవోస్ సెంట్రల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కారం రవీందర్‌రెడ్డి, మామిండ్ల రాజేందర్, అసోసియేట్ అధ్యక్షులు మందడి ఉపేందర్‌రెడ్డి, ప్రచారకార్యదర్శి కొంతం చంద్రారెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

ఇగ్నోలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నీలగిరి: జిల్లా కేంద్రంలోని కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) స్టడీ సెంటర్‌లో డిగ్రీ, పీజీ డిప్లమో కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9985245036లో సంప్రదించాలని ఆయన సూచించారు.

యుద్ధ ప్రతిపాదికన భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి

అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, చిత్రంలో జేసీ, డీఆర్‌ఓ

నీలగిరి: మూడు నాలుగు మాసాల నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది అందరూ భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం యుద్ధ ప్రతిపాదికన నిర్వహించారని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఆర్డీలు, తహసీల్దార్లు, టీమ్‌లీడర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భూరికార్డుల మునిగింపు సేకరించడం ఇది ముగింపుకాదని అక్కడక్కడ లోటుపాట్లు ఉన్నాయని తెలిపారు. వాటిని సరిదిద్దేందుకు ఈనెల 4 నుంచి 20 తేదీ వర కు రిపోర్టుల వెరిఫికేషన్ నిర్వహించాలని అ తదుపరి రిపోర్టులను ప్రభుత్వానికి పంపాలని, లోటుపాట్లు ఇప్పుడు సరిచేయాలని, ఎల్ఆర్ యూపీ వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలని, ఈ సందర్భంగా కొన్ని మండలాలు తనిఖీ చేస్తామని, పార్ట్ బీలో ఉన్న కేసుల వివరాలు పూర్తిగా చెప్పగలిగేలా ఉండాలన్నారు. మండలం పూర్తి సమాచారం మీ వద్ద ఉం టుంది కాబట్టి మండలంపై గట్టి పట్టు ఉండాలన్నారు. ఇప్పటి వరకు 15.6 లక్షల ఎకరాలు క్లీన్‌ల్యాండ్‌గా నిర్ధారించినట్లు తెలిపారు. మరో 90వేలా ఎకరాలు నాన్‌క్లీన్‌గా ఉన్నదని తెలిపారు. దీనిపై రిపోర్టు అందజేయాలని, ప్రక్షాళన కార్యక్రమంలో మనం చివర దశలో ఉన్నామని, కొద్దిగా శ్రమ పడితే సమస్యలు పరిష్కరించి ఫైనల్ రిపోర్టు తయారు చేసుకోవచ్చని తెలిపారు. కొందరు తహసీల్దార్‌లు అడిగిన ప్రశ్నలకు జేసీ నారాయణరెడ్డి సమాధానం ఇచ్చారు. కాన్ఫరెన్స్‌లో డీఆర్‌ఓ భీమ్యానాయక్, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, సూపరిటెండెంట్ చంద్రవదన తదితరులు ఉన్నారు.

పరిశ్రమలు లాభాల్లో కొంత నిరుపేదలకు వెచ్చించాలి

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నీలగిరి: జిల్లాలో నిర్వహిస్తున్న పరిశ్రమలు తమకు వచ్చిన లాభాల్లో కొంతభాగాన్ని పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం వినియోగించేందుకు ముందుకొచ్చారని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. మిగతా పరిశ్రమలు కూడా ముందుకు రావాలన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని వివిధ పరిశ్రమల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియా సిమెంట్ లిమిటెడ్ దామరచర్ల వారు 20 లక్షలతో జడ్పీహెచ్‌ఎస్ దామరచర్లకు 120 డ్యూయల్ డెస్కులు, జడ్పీహెచ్‌ఎస్ కొండ్రపోల్ వారికి 120 డ్యూయల్ డెస్కులు, జడ్పీహెచ్‌ఎస్ అడవిదేవులపల్లికి 120 డ్యూయల్ డెస్కులు, జడ్పీహెచ్‌ఎస్ వేములపల్లికి 49 డ్యూయల్ డెస్కులు, జడ్పీహెచ్‌ఎస్ వాడపల్లికి 49 డ్యూయల్ డెస్కులు, టీవీఆర్ బాలికల కళాశాలకు ఒక ఆరో ప్లాంట్‌ను మార్చి 31 వరకు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారని తెలిపారు. పెన్నా సిమెంట్ లిమిటెడ్ దామరచర్ల వారు 15 లక్షలతో వెనుకబడిన వసతి గృహానికి సమకూరుస్తున్నట్లు నాటో ఫార్మా ప్ర. లి. సాగర్ వారు పులిచర్లలో గిరిజన బాలుర హాస్టల్‌కు కాంపౌండ్ నిర్మించేందుకు 11 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి నిరుపేద పిల్లల కోసం స్నాక్స్, వారి చదువుకు ఉపయోగపడే ఇతర సదుపాయాలను కల్పించేందుకు న్యాస్ ల్యాబరేటరీస్ చిట్యాల వారు ఆరు లక్షలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 3 లక్షలు, దశమి ల్యాబోరేటరీస్ చిట్యాల 4 లక్షలు, హిందీస్ ల్యాబరేటరీస్ చిట్యాల 4 లక్షలు, రాఘవేంద్ర పెట్రోఎలైస్ కట్టంగూర్ వారు లక్ష, వీఎస్‌కే వారు లక్ష రూపాయలు తమవంతుగా కంట్రిబ్యూషన్ చేసేందుకు ముందుకొచ్చారన్నారు. కొన్ని పరిశ్రమల వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద పిల్లలు చదువుకునేందుకు కావల్సిన వసతులను కల్పించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో డీఆర్‌ఓ భీమ్యానాయక్, డీఈఓ జైనిచైతన్య, జీఎం డీఐసీ కోటేశ్వర్‌రావు, పొల్యూషన్ కంట్రోల్ ఈఈ జవహర్‌లాల్, డీటీడబ్ల్యూఓ నర్సోత్తమ్‌రెడ్డి, ఇతర అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా బోయిళ్ల విద్యాసాగర్

నూతనకల్ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా మం డల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బోయిళ్ల విద్యాసాగర్ ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన బోయిళ్ల రామచంద్రయ్య గౌరమ్మ దంపతుల కుమారుడు విద్యాసాగర్ తన ప్రాథమిక విద్యను యడవెల్లిలో, ప్రాథమికోన్నత విద్యను నూతనకల్‌లో పూర్తి చేసి ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్లి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఓయూలో విద్యార్థిగా ఉద్యమం లో పాల్గొంటూ ఎంఏ, ఎంఫీల్ పూర్తి చేశాడు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి నాయకుడికి పదవులు కట్టబెడుతున్న సీఎం కేసీఆర్ 2001నుంచి విద్యార్థి నాయకుడిగా తనవెంట పోరాడుతున్న విద్యాసాగర్‌ను గుర్తించి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. ఆయన నియామకం పట్ల టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, కార్యదర్శులు కందాల దామోదర్‌రెడ్డి, ఎల్మినేటి కృష్ణప్రశాంత్, కొమ్ము నాగేశ్వర్‌రావు, చూడి లింగారెడ్డి, బిక్కి బుచ్చయ్య, యడ్ల శ్రీనివాస్, తూముల వెంకటేశ్వర్‌రావు, గాజుల ఆంధ్రయ్య, తూముల జనార్దన్‌రావు, నెల్లుట్ల కృష్ణ, బాబు, మహేశ్వరం మల్లికార్జున్ హర్షం వ్యక్తం చేశారు.

ఎకో టూరిజం పార్కుకు గ్రీన్ సిగ్నల్

15 ఎకరాల్లో ఏర్పాటు

నేరెడుగొమ్ము(చందంపేట) : ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. ఏకో టూరిజం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో అధికారులు పలుమార్లు ఈ ప్రాంతాన్ని ప్రాంపరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. దీంతో మంగళవారం ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన ఏకో టూరిజంలో భాగంగా మండలంలోని చిన్న మునిగల్ గ్రామ పరిధిలోని వైజాగ్ కాలనీ సమీపంలో ఉన్న తెల్ల గుట్టను ఇందుకు ఎంపిక చేశారు. వైజాగ్ కాలనీ సమీపంలో ఉన్న సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని దీని కోసం గుర్తించారు. రూ.5 కోట్లతో ఎకో టూరిజం ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాంతంలో టూరిజం పార్కు ఏర్పాటైతే నేరెడుగొమ్ము, చందంపేట మండలంలోని వివిధ గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. నేరెడుగొమ్ము మండలం పరిధిలోని పెద్దమునిగల్, చిన్న మునిగల్, వైజాగ్ కాలనీ గ్రామాలలో వివిధ దేవాలయాలు ఉండటంతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. పెద్దమునిగల్ లోని తుల్జా భవాణి దేవాలయం, చిన్న మునిగల్ పరిధిలో గోపాల స్వామి దేవాలయం, అదే విధంగా సాగర్ వెనుక జలాల సమీపంలో ఏలేశ్వరం గుట్టలో మల్లన్న దేవాలయం, శివాలయంలు ఉండడం వల్ల పర్యాటకులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ఇక్కడే సాగర్ వెనుక జలాలు ఉండటంతో పర్యాటకులతో సందడిగా మారనుంది.

ప్రాజెక్టులకు అవసరమున్న నిధుల వివరాలివ్వాలి

- మార్చి 31లోగా నివేదిక అందజేయాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

నీలగిరి : రాష్ట్రంలో చేపడుతున్న భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమున్న నిధుల వివరాలను మార్చి 31 లోగా జిల్లా కలెక్టర్లు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్లు, ఎస్డీసీలు, పీఏటు స్పెషల్ కలెక్టర్లు, ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నందున వాటి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఉప్పల్, జేసీ

నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఇప్పటి వరకు మంజూరైన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు అన్ని జిల్లాల నుంచి రావల్సి ఉన్నందున వాటిని వెంటనే అందించాలని కోరారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఎస్ఎల్‌బీసీల కోసం మార్చి 31 వరకు రూ. 288 కోట్లు అవసరమున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసీ నారాయణరెడ్డి, ఇరిగేషన్ అధికారులు హమీద్‌ఖాన్, వెంకటేశ్వర్లు, డీఆర్‌ఓ ఖీమ్యానాయక్, ఆర్డీఓలు వెంకటాచారి, లింగానాయక్, గోపాల్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

షీటీమ్స్‌తో మహిళలకు భద్రత : ఎస్పీ శ్రీనివాసరావు

నల్లగొండక్రైం : షీటీమ్స్‌తో మహిళల భద్రతకు భరోసా ఏర్పడిందని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో షీటీమ్ క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే షీటీమ్‌కు తెలుపాలన్నారు. జిల్లాలో 3 ప్రధాన పట్టణాల్లో 3 షీటీములు ఏర్పాటు చేసామని, వీటి ద్వారా కళాశాలలు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో విద్యార్థినులు, మహిళల భద్రతకు భంగం కలిగించే వారిపై నిఘా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ పద్మనాభరెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ అనురాధ, ఎస్ఐ రాజశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


షీటీమ్స్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

నకిరేకల్

వైభవంగా కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ రేగట్టె దంపతులు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ దంపతులు

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలోని శ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అనువంశిక అర్చకుడు కారంపూడి నర్సింహచార్యులు, రాకేశ చార్యులు, ప్రసాదా చార్యుల ఆధ్వర్యంలో మంగళవారం స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారి ఎదుర్కోళ్ల మహోత్సవం భక్తులను కనువిందు చేయగా, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు స్వామివారి కల్యాణం చూసేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కల్యాణ మహోత్సవానికి స్థానిక ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, శోభ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుల్లెంల పద్మ ముత్తయ్య, స్థానిక సర్పంచ్ సిద్దగోని స్వామి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సట్టు సత్తయ్య, ఎంపీడీఓ గుర్రం సురేష్, నిమ్మన గోటి వెంకన్న, కర్నాటి ఉపేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టులో మాస కల్యాణం...

మండల పరిధిలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో మాస కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ఈఓ సైకం అంజనారెడ్డి, సూపరింటెండెంట్ తిరుపతి రెడ్డి, దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



చెర్వుగట్టులో స్వామివారికి మాసకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



నకిరేకల్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

ఎమ్మెల్యే చేతుల మీదుగా టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ : పట్టణంలోని టీయూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాళపాపిరెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.నారాయణ యాదవ్, నకిరేకల్ అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వర్‌రావు, బి. ఆంజనేయులు, సదానందం, సుభాష్, శ్రీనివాస్, వెంకటనారాయణ, సోమయ్య, రామమోహనాచారి, మల్లయ్య పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలి : సర్పంచ్ నారాయణ



ఈదులూరులో మరుగుదొడ్ల నిర్మాణ చెక్కు అందజేస్తున్న సర్పంచ్ నారాయణ

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈదులూరు సర్పంచ్ ఐతగోని నారాయణ అన్నారు. గ్రామంలోని పలు వార్డుల్లో మంగళవారం ఆయన పర్యటించి మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నూతనంగా నిర్మించుకునే వాటికి మార్కింగ్ వేశారు. కార్యక్రమంలో ఈటీపీఆర్టీ రేకల లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు చింత వెంకటన ర్సయ్య, ఉప సర్పంచ్ చింత రాందాస్, పంచాయతీ కార్యదర్శి డీవై ఎల్ఎన్ స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు దాసరి యాదగిరి పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి : సర్పంచ్ సైదులు



మాట్లాడుతున్న సర్పంచ్ సైదులు

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని నారెగూడెం సర్పంచ్ ఆకుల సైదులు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయలంలో మంగళవారం జరిగిన గ్రామజ్యోతి కమిటీ సభ్యుల అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఏరు ప్రమీల. సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ నిమ్మనగోటి కోటయ్య, లలిత, ఆకుల సోమేశ్వర్, రమాదేవి, భరణి, అంగన్‌వాడీ టీచర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, టై పంపిణీ

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామ పరిధిలోని బాజకుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ కొమ్ము యాదయ్య మంగళవారం సొంత నిధులతో షూ, టైలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, భగవంత్, గంగయ్య పాల్గొన్నారు.

నేడు చెర్వుగట్టుకు మంత్రి జగదీష్‌రెడ్డి రాక

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం రానున్నట్లు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు సత్తయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గీత ప్రచార మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

నకిరేకల్ : పట్టణంలోని శ్రీమద్ భగవద్గీత ప్రచార మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక గీతా మందిరంలో నిర్వహించారు. శ్రీ కృష్ణ స్వామి 32వ మాస కల్యాణోత్సవం అనంతరం వేంకటేశ్వర దేవాలయ చైర్మన్ బోనగిరి వెంకటేశ్వర్లు నూతన అధ్యక్షురాలు గుండా అరుణాదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల ప్రమీల, కోశాధికారి బొల్లం కృష్ణమూర్తిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులుగా వీర్లపాటి జయమ్మ, సోమా గీత, వీర్లపాటి జానయ్య, వేమారపు నర్సమ్మ, సహాయ కార్యదర్శులుగా సమయ్య, విజయమ్మ, వెంకటేశ్వర్లు, శారద, కార్యవర్గ సభ్యులుగా మరికొంతమందితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీమద్ భగవద్గీత భజన మండలి అధ్యక్షుడిగా గంజి మారయ్య, కార్యదర్శిగా కూరెళ్ల వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు.

ముగిసిన ఉపవాస పండుగలు

నార్కట్‌పల్లి : స్థానిక పట్టణంలోనున్న రాజవీధి అనాథాశ్రమంలో ఉపవాస పండుగలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహం తెలంగాణ రాష్ట్ర క్షేమాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేకల భద్రాద్రి విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్రి రాజు, పాస్టర్ ఫిలోఫిష్, జయరాజ్, మనిషె, పాల్, చింత విక్రం, సట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కేతేపల్లి : టీపీఆర్టీయూ కేతేపల్లి మండల శాఖ డైరీ, క్యాలెండర్లను మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ గుత్తా మంజుల మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

కామినేని వై-జంక్షన్ వద్ద మృతుడి ధర్నా



ధర్నా చేస్తున్న మృతుడి బంధువులు

నార్కట్‌పల్లి : ఇటీవల కామినేని వై-జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాశం కృష్ణారెడ్డి బంధువులు, ఎయడవల్లి సర్పంచ్ బొక్క భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వై-జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ వై-జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున ఫ్లై ఓవర్ నిర్మించమని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి ఎస్ఐ గోవర్ధన్ చేరుకొని అధికారులకు చెబుతానని సర్ది చెప్పడంతో ధర్నా విరమించుకున్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎంపీడీఓ జయమ్మ



మాట్లాడుతున్న సర్పంచ్ రాము, పక్కన ఎంపీడీఓ జయమ్మ

కేతేపల్లి : గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ జయమ్మ, మండల పరిధిలోని బండపాలెం గ్రామ సర్పంచ్ వంగూరి రాము కోరారు. గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ పోగ్రాం కమిటీలకు నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి, సీఆర్పీలు ఎ.మల్లయ్య, కె.మహేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి : సర్పంచ్ శ్రీలక్ష్మి

చిట్యాల : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని చిట్యాల సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు అన్నారు. గ్రామపంచాయతీ తరుపున తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడానికి పంపిణీ చేస్తున్న చెత్తబుట్టలను మంగళవారం ఆమె 9వ వార్డులో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోమటిరెడ్డి కమలారాంరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మెండె సుజాతసైదులు, వార్డు సభ్యురాలు పోషబోయిన సైదమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, సైదులు, మధు, జిట్ట చంద్రకాంత్ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి కృషి : సర్పంచ్

కట్టంగూర్ నమస్తే తెలంగాణ : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో పెద్దవాగుపై ధ్వంసమైన కల్వర్టు నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ నర్సింగ్ శ్రీను అన్నారు. పంచాయతీరాజ్ ఏఈ రామాంజనేయులుతో కలిసి తెగిన కల్వర్టును మంగళవారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వీరేశం, జడ్పీటీసీ సభ్యుడు మాద యాదగిరి, ఎంపీపీ కొండ లింగస్వామి సహకారంతో కల్వర్టు నిర్మాణం చేపడుతానన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది రాజశేఖర్ తదిరతులు పాల్గొన్నారు.

'కామినేని'లో రోగులకు పండ్లు పంపిణీ



కామినేని దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసేందుకు వెళ్తున్న సంస్థ ప్రతినిధులు

నార్కట్‌పల్లి : ఆలిండియా మానవత్వ సందేశ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కామినేని దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి కార్యవర్గ సభ్యుడు మౌలానా మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించడే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం ఖాన్, మహమ్మద్ ఆసిఫ్, రఫీ, యాసిన్ ఖాన్, ఉరూజ్‌ఖాన్, సర్దార్, సాధిక్ అలీ, గౌస్, అస్రార్, అబ్దుల్లా, సాదత్ అలీ, సమీర్, ఉమర్, అజహర్ అహ్మద్, రషీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ
ntnews.com ntnalgonda.com

అందరికీ ఆదర్శం

- సొంత డబ్బుతో అంగన్‌వాడీ కేంద్రం నిర్మించిన టీచర్
- వినూత్నరీతిలో చిన్నారులకు బోధన
- గోడలపై పలు రకాల చిత్రాలు



టీచర్ కవిత నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం


గోడలపై చిత్రాల ద్వారా చిన్నారులకు బోధిస్తున్న టీచర్

నల్లగొండ రూరల్: ఎవరో వస్తారని ...ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తనే సొంత డబ్బులతో ఒక రూమ్‌ను ఏర్పాటు చేసి, ఆ గదిని రంగులతో తీర్చిదిద్ది వాటిపై పక్షుల, జంతువుల, పండ్లు, కూరగాయాల, పువ్వుల, ఇతర చిత్రాలను వేయించి చిన్నారులకు వినూత్నరీతిలో బోధిస్తూ పలువురి మన్ననలు పొందుతూ... అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది అంగన్‌వాడీ టీచర్ కవిత.

నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2 గతంలో గ్రామంలోని ఆరోగ్యఉప కేంద్రంలో కొనసాగింది. అయితే ఆరోగ్య ఉపకేంద్రం వారు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఖాళీ చేయాలని సూచించారు. దీంతో టీచర్ సామ కవితారెడ్డి స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో ఉన్న ఖాళీస్థలం ఉండటంతో సొంత డబ్బుతో గదిని ఏర్పాటు చేయించింది. రెండు నెలల క్రితం అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించి ఇక్కడే నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు వినూత్నరీతిలో బోధన అందించే ఆలోచనతో అంగన్‌వాడీ కేంద్రం బయట భాగం, లోపలి భాగం పూర్తిగా రంగులు వేయించింది ఆ గోడలపై పలు రకాల బొమ్మలను ఏర్పాటు చేయించింది. చిన్నారులకు ప్రతిరోజూ ఆ గోడలపై ఉన్న జంతువులు, పండ్లు, కూరగాయాలు, పువ్వుల గురించి వారికి అర్థమయ్యేరీతిలో వివరిస్తుంది. అదేవిధంగా ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందించే పౌష్టికాహార వివరాలు, బోధన వివరాలను గోడలపై ఏర్పాటు చేశారు. రోజువారీగా ఏ రోజు ఏ సమయానికి ఏ పౌష్టికాహారం అందించాలనే పట్టిక సైతం గోడలపై ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుంచి 5 సంవత్సరాల చిన్నారులు 20, 6 నెలల నుంచి 3 సంవత్సరాల చిన్నారులు 24 , గర్భిణులు 11 ,బాలింతలు 9 మంది పౌష్టికాహారం పొందుతున్నారు.

ఎవరూ సహకరించ లేదు

గతంలో అంగన్‌వాడీ కేంద్రం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో నడిచేది. వారు ఖాళీ చేయాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా ఖాళీ స్థలం లేకపోవడంతోపాటు ప్రజాప్రతినిధులు సైతం ఎవ్వరూ సహకరించకపోయినా ప్రభుత్వ పాఠశాలలో నా భర్త సామ యాదవరెడ్డి జ్ఞాపకార్థం రెండు తరగతి గదుల మధ్య ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయించాను. అదేవిధంగా గోడలకు కలర్స్ వేయించి వాటిపై బొమ్మలు వేయించి చిన్నారులకు అర్థమయ్యేరీతిలో బోధిస్తున్నా. - కవితారెడ్డి , టీచర్, కంచనపల్లి


అన్నాభిషేకం చేస్తున్న అర్చకులు

కాశీ విశ్వేశ్వరస్వామికి అన్నాభిషేకం

నల్లగొండ కల్చరల్: పౌర్ణమిని పురస్కరించుకుని నల్లగొండలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి సన్నిధిలోని కాశీవిశ్వేశ్వర స్వామికి మంగళవారం అన్నాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ రుద్రవెంకటేశం, చైర్మన్ లకుమారపు శ్రీనివాస్, అర్చకులు చంద్రశేఖరశాస్త్రి, శివప్రసాద్ శర్మ, హనుమంతాచార్యులు, హరీష్‌శర్మ, మణికంఠశర్మ, శేఖర్, గోదాదేవి, భక్తులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు మినీఅంగన్‌వాడీల వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న మినీఅంగన్‌వాడీ టీచర్లు

నీలగిరి: రాష్ట్రవ్యాప్తంగా మినిఅంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మినీ అంగన్‌వాడీ టీచర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్,ఈఎస్ఐ, హెల్త్‌కార్డులు అందజేయాలని కోరారు. వీరి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మహిళాశిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయికి వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సిలివేరు ప్రభాకర్, ఆడెపు వరలక్ష్మి, పరిబలి భారతి, గుడిసె ఇందిర, సల్వాది సుహాసినీ, తుమ్మల హైమావతి తదితరులు ఉన్నారు.

నేడు సావిత్రీబాయిపూలే జయంతి

నల్లగొండరూరల్: జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఆయన సతీమణి సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలి

నల్లగొండరూరల్: చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య అన్నారు. మంగళవారం జిల్లా చేనేత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేనేతల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పల్లా నర్సింహారెడ్డి, వీరస్వామి, రావిరాల గణేష్, వెంకటేశం, సుక్కయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏబీ బర్ధన్ ఆశయాలను సాధించాలి

నీలగిరి: ఏబీ బర్ధన్ ఆశయాలను సాధించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం బర్ధన్ 2వ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బర్ధన్ తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, పబ్బు వీరస్వామి, జిల్లా యాదయ్య, పాశెకంటి లక్ష్మీనర్సయ్య, లెనిన్‌బాబు, వెంకటయ్య, శ్రీనివాస్, బరిగెల వెంకటేష్, యూసుఫ్, విష్ణేశ్వర్, అక్కల య్య, ధనుంజయ, గుండె రవి, తదితరులు పాల్గొన్నారు.

మినీ గ్యాస్ సిలిండర్ల అందజేత


సిలిండర్‌ను అందజేస్తున్న మేనేజర్ రోహిత్

రామగిరి: హెచ్‌పీ గ్యాస్ ఆధ్వర్యంలో విడుదల చేసిన 5 కేజీల మినీ గ్యాస్ సిలిండర్లను మంగళవారం నల్లగొండలోని జేఎం ఎంటర్‌ప్రైజెస్‌లో హెచ్‌పీసీఎల్ రీజనల్ మేనేజర్ రోహిత్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మినీ సిలిండర్లతో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వెంకట్, అభిలాష్, సేల్స్ మేనేజర్ వీరెల్లి లక్ష్మయ్య, కృష్ణయ్య, చంద్రసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలకు ఎన్ఆర్ఐ విరాళం


ఏఎస్పీ పద్మనాభరెడ్డి సమక్షంలో విరాళం అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులు

నల్లగొండ విద్యావిభాగం: నల్లగొండలో డ్వాబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాల నిర్వహణార్థం మంగళవారం కెనడాలోని శ్రీహరిరెడ్డి, సునీతారెడ్డి దంపతులు లక్ష రూపాయలను ఏఎస్పీ పద్మనాభరెడ్డి సమక్షంలో స్థానిక అంధుల పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పోలీస్‌శాఖ అందజేస్తున్న మాదిరిగానే ఇతర శాఖలు అంధుల పాఠశాల అభ్యున్నతికి ఆర్థికంగా చేయూత నివ్వాలని కోరారు. ఎన్ఆర్ఐలు సునితా రెడ్డి, శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి అంధుల పాఠశాల నిర్వహణార్థం విరాళం అందజేశామన్నారు. చొక్కారావు అంధుల కోసం సంస్థను స్థాపించి వారికి విద్యను అందించడం సంతోషకరమన్నారు. ప్రతిఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకుని తోచిన సహాయం చేయాలని సూచించారు. భవిష్యత్‌లో పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. డ్వాబ్ సంస్థ ప్రధానకార్యదర్శి చొక్కారావు మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ దంపతులు సునీత, శ్రీహరిలు లక్ష రూపాయలు విరాళం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వస్తురూపంలో గాకుండా నగదు రూపంలో విరాళం అందజేయడం సంతోషకరమన్నారు. అనంతరం విరాళం అందజేసిన సునితారెడ్డి, శ్రీహరిరెడ్డి దంపతులతోపాటు శ్రీహరిరెడ్డి తండ్రి నరేందర్‌రెడ్డిలను ఏఎస్పీ పద్మనాభరెడ్డి మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రిత్విక్‌రెడ్డిప్రతీక్‌రెడ్డితోపాటు విద్యార్థులు, పాఠశాల ఏఓ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి జయంతిని పాఠశాలల్లో నిర్వహించాలి


డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న టీబీసీ సంఘం నాయకులు

నల్లగొండ విద్యావిభాగం: చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతిని విద్యాశాఖ తరపున అన్ని పాఠశాలల్లో నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీఈఓ జైనిచైతన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ మహిళల్లో సావిత్రీబాయి పూలే చైతన్యం నింపి అనాథ, బహుజన పిల్లలకు చదువు నేర్పించిందన్నారు. ఇంతటి మహనీయురాలి జయంతిని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రశాంత్, నరేష్, పెరికేటి వెంకటాచారి, శ్రీరాములు, మల్లేష్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి


మాట్లాడుతున్న జనార్దన్

నల్లగొండ రూరల్: దేశ తొలి ఉపాధ్యాయురాలైన సావిత్రీబాయిపూలే 187వ జయంతిని ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు బ్రిటీష్ పాలనలో ప్రజల స్థితిగతులు, విద్య సాంఘిక దురాచారాలు, బాల్య వివాహాలపై సావిత్రిబాయి పోరాడారన్నారు. బాలికల పాఠశాలను ప్రారంభించడానికి ఆనాడే ప్రయత్నం చేసిందన్నారు. ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కన్నెబోయిన రాజు, పరమేష్, జయరామ్, నరేష్, సాయి, శంకర్, సైదులు, రవి, మహేష్ పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో బ్లాక్‌డే


మాట్లాడుతున్న ఐఎంఏ అధ్యక్షురాలు వసంతకుమారి

నీలగిరి: డాక్టర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎంసీ విఫలమవడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లాలోని అన్ని దవాఖానల్లో బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసంతకుమారి మాట్లాడుతూ గతంలో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఐఎంఎ)ను రద్దు చేసి దానిస్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)ని కేంద్రప్రభుత్వం తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్ఎంసీ వల్ల వైద్యవృత్తితో సంబంధం లేని వారు కూడా పెత్తనం చెలాయించి ప్రమాణాలు పాటించకుండా వైద్య కళాశాలలకు అనుమతినిచ్చే అవకాశం ఉందన్నారు. దీని ద్వారా డాక్టర్లపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం సన్నగిల్లే ప్రమాదముందన్నారు. వైద్యులు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఎ నాయకులు, ప్రముఖ డాక్టర్లు ఏసీహెచ్ పుల్లారావు, లీలావతి, అరుంధతి, రాజేశ్వరి, గౌరిశ్రీ, అరుణ, వినోద్‌కుమార్, నరహరి శ్రీనివాస్, హేమలత, దైవాదీనం తదితరులు పాల్గొన్నారు.


సీఎం కేసీఆర్‌కు మంగళవారం టీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి హైదరాబాద్‌లో పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


నల్లగొండక్రైం: జడ్జి తిరుమలరావుకు మంగళవారం ఎస్పీ శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌ను ఆయన ఛాంబర్‌లో తెలంగాణ మౌలిక విద్య సదుపాయాల కల్పన సంస్థ ఇంజినీర్లు మంగళవారం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కారంపూడి వెంకటనర్సయ్య, యలిజాల.వెంకటేశ్వర్లు, ఏ.రవికుమార్, పి.సహదేవ్, కె ధనమ్మ, ఎండీ వాజీద్ తదితరులు ఉన్నారు. – నీలగిరి

పరిశుభ్రతతోనే ఆరోగ్యం: ఎంపీడీఓ


మాట్లాడుతున్న ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి

తిప్పర్తి: పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతులుగా జీవించగలుగుతామని తిప్పర్తి ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుప్పలపల్లిలో నిర్వహించిన జీపీడీపీ గ్రామజ్యోతి కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకొని వాడుకున్నట్లయితే రోగాలు దరిచేరవని, అందరూ మరుగుదొడ్లను నిర్మించుకొని వాడుకునేలా కమిటీ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మనఇంటి ముందు ఉన్న చెత్తను ఎవరో తొలగించేదాక చూడకుండా మనది మనమే శుభ్ర పర్చుకోవాలన్నారు. గ్రామజ్యోతి కమిటీల సభ్యులు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మరుగుదొడ్లు లేనివారు వెంటనే మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఆయన వెంట ఈఓఆర్డీ జగదీశ్వర్‌రావు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శిగా కాశీరామ్

నీలగిరి: యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శిగా పట్టణంలోని జమ్మలమడుగుకు చెందిన వడ్డేపల్లి కాశీరామ్‌ను నియమిస్తు మంగళవారం జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం గౌరవ సలహాదారుడు మందడి రాఘవరెడ్డి మాట్లాడుతూ యువజన సంఘాలు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. యువజన సంఘాల అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నాంపల్లి కనకారావుకు కూడా నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి నాయకులు ఆవుల రామన్న, సిరిగిరి సురేష్‌రెడ్డి, తిరుమల రాము, నాగార్జున, పున్న సత్యనారాయణ, బల్లెం ప్రవీణ్‌కుమార్, లెనిన్, అరుణ్‌కుమార్, రాపోలు కృష్ణకాంత్, సంతోష్, లింగస్వామి, శ్రీనివాస్, అరవింద్, సాయిరామ్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల
ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నర్సిరెడ్డి

నల్లగొండవిద్యావిభాగం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా చేస్తున్న మందడి నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. మం గళవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర సమావేశంలో ఎన్నికయ్యారు. మందడి ఎంపిక కావడం పట్ల జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి హనుమంతరావు, వృత్తి విద్యా కళాశాల ప్రిన్సిపాల్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ అభినందించారు.

రేపు బ్రెయిలీ జయంతి

నీలగిరి: అంధుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను జనవరి 4న పట్టణంలోని ప్రభుత్వ వికలాంగుల బాలుర వసతి గృహంలో నిర్వహిస్తున్నట్లు మహిళా శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బి.పి.పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అంధ వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.


మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్పీటీసీ సైదులు

జడ్పీటీసీ ఆర్థికసాయం

తిప్పర్తి: మండలకేంద్రంలో మాజీ వార్డుసభ్యుడు జాకటి జీవయ్య అనారోగ్యంతో మృతి చెండడంతో మంగళవారం తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చరు. కుటుంబసభ్యులకు రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు పాల్వాయి సాగర్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ జాకబ్ తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

మాడ్గులపల్లి: మాడ్గులపల్లి పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాధ, ఇన్‌చార్జి విద్యాధికారి నర్సింహనాయక్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షకార్యదర్శులు వేణుగోపాల్‌రెడ్డి, రామచంద్రు, శ్రీనివాస్, జాన్‌రెడ్డి, వెం కట్‌రెడ్డి, దయాకర్, శేఖర్‌రెడ్డి, జానయ్య, పావని, అనిత తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండరూరల్: శీతాకాల సమావేశాల్లోని పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, చెప్పుకుట్టే, డప్పుకొట్టే మాదిగలకు రూ. 2 వేల పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఈనెల 6,7 తేదీల్లో సాగర్‌లో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో యాదయ్య, దేవేందర్, నాగయ్య, నరేందర్, వెంకటేశ్వర్లు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్

ntnews.com ntnalgonda.com

'గాలికుంటువ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి'

త్రిపురారం : పశువులకు గాలికుంటువ్యాధి సోకకుండా పాడిరైతులు ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి శశికళ అన్నారు. మండలంలోని కామారెడ్డిగూడెం, కొణతాలపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో మంగళ వారం పశువులకు ఉచితంగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల వ్యాధి సోకదన్నారు. కార్యక్ర మంలో నజీరుద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ ప్రక్రియ

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లి ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ ప్రక్రియ ముగి సింది. నామినేషన్ల సమర్పణకు చివరి రోజైన మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖల య్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధునూరు వెంకటే శ్వర్లు, టీడీపీ తరుపున పులుసు రామలింగయ్య, ఐతరాజు సైదయ్య, కోమటి రామలింగయ్య నామినేషన్ పత్రాలను ఎంపీడీఓ, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి తుంగతుర్తి వెంకటా చారికి సమర్పించారు. ఒక్కో అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా మొత్తం ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

టీఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నిడమనూరు : నాగార్జునసాగర్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో జరుగనున్న టీఎమ్మార్పీఎస్ రాజ కీయ శిక్షణా తరగతులకు సంబంధించి మంగళ వారం మండల కేంద్రంలో సంఘం నాయకులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు బొజ్జ పుల్లయ్య, నాయకుడు జన్నపాల రమేష్, బొజ్జ యేసు, చెర్కుపల్లి జీవరత్నం, కొమ్ము ఏసు, కోట వెంక టేశ్వర్లు, ఇంద్రపల్లి ఏసు, కొమ్ము కిరణ్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

కొత్తపల్లిలో చురుగ్గా డ్రైనేజీ నిర్మాణ పనులు



కొత్తపల్లిలో జరుగుతున్న డ్రైనేజీకాల్వ పనులు

హాలియా, నమస్తే తెలంగాణ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రధాన రహదారి వెంట డ్రైనేజీ నిర్మాణ పనులు చురుకుగా సాగుతు న్నాయి. రహదారి విస్తరణలో భాగంగా నల్లగొండ నుంచి నాగార్జు నసాగర్ వరకు 85 కిలోమీటర్ల మేరకు రూ.190కోట్లతో జాతీయర హదారిని డబుల్‌లైన్ రోడ్డుగా మార్చుతున్నారు. ఈ క్రమంలో నల్ల గొండ నుంచి నాగార్జునసాగర్ వరకు జాతీయ రహదారి వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణంతోపాటు డ్రైనేజీని నిర్మించాల్సి ఉంది. ఇందులో భాగంగా కొత్తప ల్లిలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారు. గతంలో మాదిరిగా రాతికట్టడం సిమెంట్‌తో కాకుండా డ్రైనేజీ కాల్వలను నూతన పద్ధతి ద్వారా నిర్మిస్తున్నారు. రెడిమేడ్‌గా ఆకృతిలో తయారు చేసిన సిమెంట్ దిమ్మెలను నేరుగా డ్రైనేజీ కోసం తీసిన గాతంలో అమర్చుతున్నారు. ఇలా అమ ర్చిన దిమ్మెలపైన కప్పును వేస్తారు. దీంతో అతివే గంగా పనులు పూర్తి చేస్తున్నారు.



రెడిమెడ్‌గా తయారు చేసిన డ్రైనేజీ సిమెంట్ దిమ్మెలు

లక్ష్మమ్మకు ఘన నివాళి



లక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులులర్పిస్తున్న నోముల నర్సింహయ్య

త్రిపురారం : మండలంలోని పెద్దదేవు లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకుడు గుండెబోయిన రామ్మూర్తియాదవ్ సతీమణి గుండెబో యిన లక్ష్మమ్మ వర్ధంతిని మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు నాయకులు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సిం హయ్య, బడుగుల లింగయ్యయాదవ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బహునూ తల నరేందర్, యూత్ మండలాధ్యక్షుడు పామోజు వెంకటాచారి, బాల్‌సైదిరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.



కంది చేనును పరిశీలిస్తున్న హాలియా ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి

చీడపురుగులతో రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏడీఏ

తిరుమలగిరి(సాగర్) : రైతులు కంది, వరినారు మడుల్లో చీడపు రుగులతో అప్రమత్తంగా ఉండాలని హాలియా ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాజవరం, కొంపెల్లి, డొక్క లబాయి గ్రామాల్లో పంటపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట, వరి నారుమడు ల్లో జింక్ లోపం ఉండని అందువలన వరినారు మాడిపోతున్నా య్నారు. జింక్ సల్ఫేట్ 6 గ్రాములు ను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఆయన వెంట తిరుమలగిరి వ్యవసాయాధికారి జానకిరాములు, వ్యవసాయ విస్తరణాధికారి జ్యోతి, సుష్మిత, హేమ లత తదితరులున్నారు.

టీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడిగా సైదుఉస్సేన్



సభ్యులకు గుర్తింపుకార్డులను అందజేస్తున్న సురేష్

హాలియా, నమస్తే తెలంగాణ : టీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడిగా ఎస్‌కే.సైదుఉస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం హాలి యాలో జరిగిన సంఘం సమావేశంలో సంఘం నియోజకవర్గ అధ్య క్షుడు రెడ్డిమళ్ల సురేష్ ఆధ్వర్యంలో డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జాల రాంబాబు, ఉపాధ్యక్షుడిగా కాట్నం వెంక టయ్య, ఉపకార్యదర్శిగా గుండెబోయిన శ్రీను, కోశాధికారిగా నాదెండ్ల కొండల్, ఉపకోశాధికారిగా గద్దల ఏడుకొండలు, సభ్యు లుగా నామ రామలింగయ్య, నాదెండ్ల అంజి, చినాల రవి, సత్రసాల రవి, రొండి పాపయ్య, శ్రీను, రామలింగం, చంద్రం ఎన్నికయ్యారు. అనంతరం సంఘం సభ్యులకు గుర్తింపుకార్డులను అందజేశారు.



సీఎల్పీనేత జానారెడ్డితో కాంగ్రెస్ నాయకులు

సీఎల్పీనేత జానారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, నమస్తే తెలంగాణ : సీఎల్పీనేత జానారెడ్డిని మంగళవారం హాలియాకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదారాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జానారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఆంగోతు భగవాన్‌నాయక్, కిలారి కృష్ణ, నామని సుధాకర్, జటావత్ చందూనాయక్ తదితరులున్నారు.

హనుమాన్ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగిరెడ్డి

హాలియా, నమస్తే తెలంగాణ : హనుమాన్ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హాలియాకు చెందిన వర్కాల నాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాసాల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కందుల సైదులు, ఉపకార్యదర్శిగా నకిరబోయిన సత్యనారాయణ, కోశాధికారిగా గుంజి చినఅంకారావు, ఉప కోశాధికారిగా ఎస్‌కే.నాగూర్‌ను ఎన్నుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా శ్రీనివాస్ ఎన్నికపై హర్షం

నాగార్జునసాగర్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోల్ల శ్రీనివాస్ ఎన్నికపై టీఆర్ఎస్ పైలాన్ కాలనీ నాయకులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం, రాష్ట్రం కోసం శ్రమించిన వారిని ముఖ్యమంత్రి కేసీఆర్ మరిచిపోరనేందుకు శ్రీనివాస్ ఎన్నికే నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఆయన ఉస్మానియాలో కీలకపాత్ర పోషించారని నాయకులు మసీదు రాము, పట్నం తిలక్, పవన్, లక్ష్మణ్‌నాయక్, చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

హాలియా, నమస్తే తెలంగాణ : సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీ ర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం హాలియాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, రఘు వీర్ యూత్ గౌరవాధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి, సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, ఎంపీటీ సీలు చెరుపల్లి ముత్యాలు, మాకమల్ల జంగయ్య, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు మిట్టపల్లి వాసులు, యూత్ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి సైదులు పాల్గొన్నారు.



హాలియాలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

- బొర్రాయిపాలెం సర్పంచ్ శ్రీదేవి



మరుగుదొడ్డి నిర్మాణానికి గీసిన మార్కింగ్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్ శ్రీదేవి

త్రిపురారం : ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవా లని బొర్రాయిపాలెం సర్పంచ్ పెద్దబోయిన శ్రీదేవి అన్నారు. మంగ ళవారం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆమె శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనం తరం ఫంక్షనల్ కమిటీలకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. కార్య క్రమంలో ఎంపీటీసీ చెన్నాలు, ఏపీఎం దిలీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రజియా, పెద్దబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఫీల్డ్‌అసిస్టెంట్ బ్రహ్మం, రామకృష్ణ, రాములు పాల్గొన్నారు.